నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 07 జులై 2023

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-గణపురం



ఆరోగ్య విషయంలో విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకొని అవగాహన పెంపొందించుకోవాలని సర్పంచ్ పొట్ల నగేష్ అన్నారు. గురువారం కర్కపల్లి యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల రక్త శాతం ఎంత ఉందో తెలుస్తుందన్నారు. రక్త శాతం తగ్గిన విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం టీబీ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. దగ్గును అశ్రద్ధ చేయవద్దన్నారు. రెండు వారాల కంటే దగ్గు ఎక్కువగా ఉంటే తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు సమ్మయ్య ఏఎన్ఎం పార్వతి. ఆశాలు వసంత. జమున. అంగన్వాడి పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

అడిషనల్ కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-గణపురం



మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ దివాకర అన్నారు. గురువారం మండలంలోని బుద్ధారం గ్రామంలో జరుగుతున్న మన ఊరు మనబడి పనుల పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పనులు చివరి దశకు వచ్చాయని మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అశోక్ తహసిల్దార్ సతీష్ కుమార్ ఎంపీడీవో అరుంధతి సర్పంచ్ గండ్ర ఆగం రావు పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యులుగా

గోగులమూడి హరికృష్ణ నియామకం

నవతెలంగాణ - ములుగు



జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈసీ మెంబ ర్‌గా ములుగు జిల్లా నూగురి వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గోగులముడి హరికృష్ణను జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాల్తియా రాజ శేఖర్‌నాయక్ అధ్యక్షతన రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలకంటి రాజు నియామక పత్రాన్ని హరికృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఈసీ మెంబర్గా నియామకమైన గోగులమూడి హరికష్ణ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తనపై చూపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద ప్రజల పక్షాన నిలబ డుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఉండే జాతీయ మానవ హక్కుల కంపెనీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు పదవి రావడానికి సహకరించిన జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్‌కు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు, రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ రాస్తో రోకో

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గురువారం మండలంలోని పస్రా చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని, విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని, అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద అభివృద్ధి చేయాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, బాత్రూములు సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన పోరాటాలు మరిన్ని చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుగులోత్ రమేష్, వి సిద్ధు, జీవన్, గణేష్, పాణి, శివ, రాకేష్, ముష్రాఫ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల

సమస్యలు పరిష్కరించాలి : రమేష్

నవతెలంగాణ-మహాదేవపూర్

మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి రమేష్ కోరారు. మండల అధ్యక్షురాలు శారదతో కలిసి గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈనెల 11, 12, 13 తేదీలలో టోకెన్ సమ్మెకు వెళుతున్నట్టు వెల్లడించారు. మధ్యాహ్న భోజనానికి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని అన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లో చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, కాటన్ చీరలు, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పాలని చూడడం కార్మికుల కడుపు కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెంచాలని, పాఠశాలల్లో వంట పాత్రలు, సబ్సిడీ వంట గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 13 లోపు సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి లక్ష్మయ్, చిర్ర వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.







డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె...

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల

జేసీ జిల్లా చైర్మెన్ రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు స్పష్టం చేశారు. జనగామ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురు వారం స్థానిక జనగామ జిల్లా పరిషత్, ఎంపీడీవో కార్యాల యం ఎదుట గురువారం గ్రామపంచాయతీ సిబ్బంది ఉద్యో గ కార్మికులు సమ్మె ప్రారంభించారు. మండలంలోని గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమ్మె సభ కార్యక్రమానికి జేఏసీ జిల్లా కన్వీనర్ పగిడిపల్లి మల్లేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాపర్తి రాజు జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లాచారి, జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాసులు హాజరై సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ ఫలితంగా తీసుకుంటూ పంచాయతీ కార్మికుల సమస్యలను మాత్రం పట్టించుకోక పోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో సుమారు 50వేలమందికి పైగా గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బంది పర్మినెంట్ లేకపోవడం దారుణం అన్నారు. పనికి కనీస వేతనాలు నెలకు రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చేలా జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, పిఆర్సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు. విధి నిర్వహణలో మరణించిన గ్రామపంచాయతీ సిబ్బందికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలన్నారు. గత కొన్ని నెలల నుండి గ్రామపంచాయతీల్లో పెండింగ్ వేతనాలు ఉన్నాయని వాళ్ళు ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. డీపీఓ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎనిమిది గంటల పని దినం వారాంతపు సెలవులు పండుగ సెలవులు ఇవ్వాలని కోరారు.ఏటా మూడు జతల యూనిఫాం సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి 17 డిమాండ్లతో సమ్మె నోటీసు అందించామని, ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 50వేలమంది గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలోకి వెళ్లారన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికుల హక్కులను సాధించే వరకు సమ్మె కొనసాగుతుందని వారు అన్నారు. పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల నాయకులు బీదనీ బాల నర్సయ్య, ఎస్‌కే పాషా, శ్రీశైలం, రమేష్ చారి, సిద్ధారెడ్డి, పిట్టల సుదర్శన్, రామగుండం రామనర్సింహులు, బాల్ నర్సయ్య, సిద్దులు ఆంజనేయులు, లలిత, ఐలయ్య, మైసయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : కుంట ఉపేందర్

మహబూబాబాద్ : గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీఓ ఆఫీస్ వద్ద గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె ప్రారంభించారు. కుంట ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లైనా గ్రామపంచాయతీ కార్మికులకు తక్కువ వేతనం ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకోవడం సరికాదన్నారు. 11వ పిఆర్సి ప్రకారం మినిమం బేసిక్ రూ.19వేలు ఇవ్వాలని, స్వీపర్లకు రూ.15,600 ఇవ్వాలని, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్ డ్రైవర్లకు, బిల్ కలెక్టర్లకు రూ.19500 ఇవ్వాలని, ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ఈఎస్ఐపిఎఫ్ ప్రమాద బీమా, గ్రాట్యూటీ ఇవ్వాలని కోరారు. ఆదివారం సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మె ఆగదని హెచ్చరించారు. సీఐటీయూ మండల కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న, గ్రామ పంచాయతీ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, వాసం దుర్గారావు, శ్రీరామ్, వీరన్న, గణేష్, విజయ్, సువర్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు : సాదుల శ్రీనివాస్

గ్రామపంచాయతీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) పూర్తి మద్దతు తెలియజేస్తుందని ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం కురవి గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మె శివరాన్ని సందర్శించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని వవారి డిమాండ్లు అన్ని పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్మికులు లేకపోతే గ్రామాలలో పారిశుధ్యం లోపించి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. సరైన వేతనాలు ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మల్లేడికోటయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగాంటి మల్లయ్య, నల్లపు సుధాకర్, మాలోత కిషన్‌నాయక్, అలీ, ఉపేంద్రచారి, లచ్చయ్య రామ చంద్రయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నర్సంపేట : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. బిల్ కలెక్టర్ , కారోబార్ వ్యవస్థను నిర్వీర్యం చేసి మల్టీపర్పస్ వర్కర్ పేరిట కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రాబోయే ఎన్నికల్లో గ్రామపంచాయతీ కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేపడుతున్న పోరాటానికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. సీఐటీయు నాయకులు గడ్డమీద బాలకష్ణ సంఘీభావం తెలిపారు. రిలే నిరాహార దీక్షలో జన్ను శ్రీనివాస్, పొన్నం ఆనంద్, నల్లమహేందర్, పోలబోయిన శ్రీనివాస్, ఎండీ. యాకూబ్ పాషా, ముత్తినేని .రమేష్, నాంపల్లి శ్రీశైలం ,కుమ్మరి కుంట్ల సదానందం, పాకాల మంజుల, చిన్న పెళ్లి లతా , చిర్రకల తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బంది గురువారం నిరవధిక సమ్మె చేపట్టారు. జీపీ పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు,పంపు ఆపరేటర్లు,ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్లు,బిల్ కలెక్టర్లు తదితర కేటగిరీలలో నర్సరీలు, వైకుంఠధామాలు,పార్కులు, ఆఫీస్ నిర్వహణలో విధులు నిర్వర్తిస్తున్నామని వారవు అన్నారు. 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ పర్మినెంట్ చేయలేదని, పనికి గుర్తింపు,పని భద్రత,కనీస వేతనాలు, పిఎఫ్,ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. మండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్, ఐదు మండలాల ఇన్‌చార్జి కుమ్మరి రాజబాబు, గౌరవ అధ్యక్షులు రాజమౌళి, జెసి మండల కన్వీనర్రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం : పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడంతో పాటు పలుసమస్యలు పరిష్కారం చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్మికులు రంజిత్, జనగాం శ్రీను, లక్ష్మణరావు, తాటి శ్రీను,అనూష, రాంప్రసాద్, మోహన్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గోవిందరావుపేట : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా జేఏసీ నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్నామని జీపి కార్మిక సంఘం మండల జేఏసీ అధ్యక్షులు తండ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఏరియాలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ప్రారంభమైంది. సమ్మెను ఉద్దేశించి తండ కుమార్ మాట్లాడారు. వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. సంఘం మండల ఉపాధ్యక్షులు అనుమల వెంకన్న ప్రధాన కార్యదర్శి దుస్సా సతీష్, సీతారాములు, ఉప్పలయ్య, కష్ణ, రాజు, సమ్మక్క, సాంబయ్య, సంజీవరెడ్డి, చంద్రశేఖర్, ఆనంద్, విజేందర్, వట్టం సాంబయ్య లక్ష్మీనారాయణ, జుమ్మిలాల్, గణేష్ లాల్, సీతారాం, కంటెం సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు గురువారం నుండి మండల వ్యాప్తంగా కార్మికులు నిరవధిక సమ్మె బాట పట్టారు. గ్రామపంచాయతీ కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య గ్రామపంచాయతీ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. మండల కో ఆప్షన్ సభ్యులు అజీజ్, గుంటి అశోక్, జేఏసీ ప్రధాన కార్యదర్శి చిట్యాల శశి కుమార్ , జేఏసీ సలహాదారులు మెండ మల్లేష్, దోమల శ్రీనివాస్, ఇనుగుల కొండయ్య, గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు పప్పుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బోడ రాజయ్య ప్రధాన కార్యదర్శి బోర్లకుంట రవి, పాల్గొన్నారు.

జీపీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, జీ.ఓ నంబర్ - 51ని సవరించాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ. భూపాలపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ సిబ్బంది సమ్మె ప్రారంభం కాగా, ఈ సమ్మెలో గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, ప్రమాదవశాత్తు చనిపోయిన సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే రూ.10లక్షల సాయం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించి, జీపీ సిబ్బంది నాయకులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని జీఎస్సార్ డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రూరల్, పట్టణ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ముఖ్య నాయకులు రామినేని రవీందర్, అంబాల శ్రీనివాస్, నగునూరి రజినీకాంత్, తోట రంజిత్, బెంబడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

గోవిందరావుపేట : గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ప్రారంభించిన సమ్మెకు వెంకటకృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయితీ కార్యదర్శులుగా ప్రకటించి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. వారి డిమాండ్లు తక్షణమే నెరవేర్చాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అండగా నిలబడి, ప్రభుత్వ సేవకులుగా గుర్తించి జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, సహకార సంఘ పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, స్థానిక ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జంపాల చంద్రశేఖర్, పొన్నం సాయి, గోపిదాసు వజ్రమ్మ, కట్ల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ములుగులో జీపీ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం

నవతెలంగాణ - ములుగు



మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం రూ.19000 చెల్లించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో గురువారం నిరవధిక సమ్మెను జిల్లా జెఏసీ చైర్మన్ రత్నం రాజేందర్, జెఏసి కన్వీనర్ ఓ రఘుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేర్చడంలో పాలక వర్గాలు విఫలమయ్యాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న తరుణంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని విస్మరించి కార్మికుల వేతనాలు పెంచకుండా అ న్యాయం చేశారని అన్నారు. జీపీ సిబ్బంది, ఉద్యోగుల డి మాం డ్లు అన్ని తక్షణమే నెరవేర్చాలని కోరారు. సీపీఐ(ఎం) మండలం కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు సుదర్శన్, బుడిమే సదయ్య, జయాకర్,జితేంద్ర చారి, కిరీటి, అశోక్, మాధవ స్వామి, మదార్, నరేష్, రామకష్ణ, రవి, మామిడి సుధాకర్, రమేష్, భద్రమ్మ, లలిత, ఫరీదా, శారద, వీలాష, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి : శ్రీకాంత్

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, పనికి గుర్తింపు, భద్రత,కనీస వేతనాల అమలు, పిఏఫ్, ఈఎస్ఐఐ, ప్రమాద బీమా అమలు చేయాలని జెఏసి రాష్ట్ర కన్వీనర్ సాదుల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం మండల ఎంపీడీఓ కార్యాలయం ముందు కారోబార్, బిల్ కలెక్టర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె చేపట్టారు. జిల్లా జేఏసీ నాయకులు తాళ్లపల్లి శ్రీధర్, చెన్నూరి రమేష్, కుడిదల వెంకటేష్, తొలుకునూరి అశోక్, మండల అధ్యక్షుడు కణుకుల శ్రీకాంత్,గౌరవ అధ్యక్షుడు అజ్మత్ అలీ, కుమారు, తిరుపతి, బాపన, లక్ష్మి, సామి,వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీసి రిజర్వేషన్ పకడ్బందీగా అమలు చేయాలి

బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్ వై అంజయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి





ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్ వై అంజయ్య అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయన పర్యటించారు. అనంతరం స్థానిక ఇల్లందు క్లబ్ హౌస్‌లో నీటిపా రుదల శాఖలో కమిషన్ సభ్యులు, ఎంఎల్సి వై మల్లేశంతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి పారుదల శాఖ పరిధిలో వెనుకబడిన తరగతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నీటిపారుదలశాఖ ఈఎంసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ పరిధిలో 31 విభాగాలలో మొత్తం 7214మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. అందులో బీసి ఉద్యోగులు 3572మంది ఉన్నారని తెలిపారు. బీసీలకు ప్రభుత్వం 29 శాతం రిజర్వేషన్ కల్పించిందని, నీటిపారుదల ఆయకోట అభివృద్ధి శాఖ అన్ని రకాల డైరెక్టర్ రిక్రూట్మెంట్ తప్పనిసరిగా వెనుకబడిన తరగతులకు సంబం ధించి రోస్టర్ పా యింట్లను సక్రమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2018లో 204 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల యొక్క నియామకం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా చేశామని అన్నారు. నియామకంలో 56 ఖాళీలు బీసీ అభ్యర్థులకు రిజర్వ్ చేయబడ్డాయని, నియామక ప్రక్రియలో మొత్తం 69మంది బీసీ అభ్యర్థులు ఎంపిక అయ్యారని చెప్పారు. 56 మంది అభ్యర్థులను బీసీ రోస్టర్ పాయింట్లలో, 13మంది అభ్యర్థులు జనరల్ కోట రోస్టర్ పాయింట్లలో నియమించబ డ్డారని తెలిపారు. బీసీ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్, చీఫ్ ఇంజనీర్, సూపరింటెం డెంటింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులలో బీసీల సంఖ్య తక్కు వగా ఉండడంపై నిబంధనల ప్రకారం పదోన్నతులలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం నిర్వ హించే డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా అధికంగా బీసీలు నియమిస్తామని అన్నారు. భవిష్యత్తులో పదోన్నతులలో సైతం సీనియారిటీ కారణంగా బీసీలు వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు అమలు తీరుకు సంబంధించి వివరాలను వివరించారు. బీసీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులయిఖ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సన్మానించారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్సి నల్లా వెంకటేశ్వరరావు, రామగుండం సబ్ ఇంజనీర్ కరుణాకర్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహాదేవపూర్ ఇరిగేషన్ ఈఈ తిరుపతిరావు, జిల్లా బిసి అభివద్ధి అధికారి శైలజ, ఇతర అధికారులు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విభజన చట్టం హామీని విస్మరించిన బీజేపీ ప్రభుత్వం

కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందే

సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్లచక్రపాణి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి కోరారు. జులై 8న దేశ ప్రధాని మోడీ కాజీపేటలో పిరియాడిక్ ఓవర్ హాలింగ్ వర్క్ షాప్ శంకుస్థాపనల కు వస్తున్న సందర్భంగా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నీ, అన్ని అర్హతలు ఉన్న కాజీపేటను రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోచ్ ఫ్యాక్టరీ రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్ ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. ఎన్నికల ముందు పిఓహెచ్‌కు శంకుస్థాపన కోసం మోడీ వస్తున్నా సందర్భంగా వ్యాగన్ పరిశ్రమ తయారీ కూడా ఇస్తామని ప్రచారం చేస్తున్నారన్నారు. దేశ ప్రధాని కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. కాజీపేట చిరకాల వాంఛ అయిన కోచ్ ఫ్యాక్టరీ కోసం రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు జేఏసీలు ఏర్పడి 40 సంవత్సరాల నుండి ప్రతి బడ్జెట్ సందర్భంగా పోరాటం చేసినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. పిఓహెచ్ మంజూరు 2017లోనే అయ్యిందని నిధుల కేటాయింపు విషయంలో జరిగిన ఆలస్యం తప్ప కాజీపేటకు ఇస్తున్నది ఏది లేదని తెలిపారు. వ్యాగన్ పరిశ్రమ ఏర్పాటు చేసిన 900 మందికి మాత్రమే ఉపాధి దొరుకుతుందన్నారు. అదే కోచ్ ఫ్యాక్టరీ అయితే 5000మందికి ఉపాధి దొరుకుతుందని, పరోక్షంగా మరో 5000 మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ కాకుండా వ్యాగన్ పరిశ్రమ ఇస్తామని చెప్పడం సరైనది కాదని అన్నారు. విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వకుండా తెలంగాణకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుం దని అన్నారు. తెలంగాణ ప్రాంతం నుండి నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్న విభజన హామీల కోసం నోరు మెదపకపోవడం శోచనీయమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ఇప్పుడు బిజెపి కాజీపేటకి కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. విభజన హామీల అమలు కోసం పోరాటమే శరణ్య మార్గమని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ స్థాపించేంతవరకు కార్మికులు ప్రజలు పార్టీలకతీతంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు ఎం చుక్కయ్య మాట్లాడుతూ గత పాలకులు నేటి బీజేపీ కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటకు కాకుండా ఇతర రాష్ట్రాలకు తరలించి అన్యాయం చేశారని అన్నారు. ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ పార్టీల స్వార్థ రాజకీయాలకు ఉమ్మడి జిల్లాను పారిశ్రామికంగా ఎదిగే అపారమైన అవకాశాలను దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. మళ్లీ వీరే ప్రతి ఎన్నికల సందర్భంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి ఉప్పలయ్య, మంద సంపత్, ఎల్ దీప తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు పడాలని గంగమ్మ తల్లికి జలాభిషేకం



నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షాలు కురవాలని మండలంలోని దుంపెల్లి గూడెం మహిళలు గంగమ్మ తల్లికి గురువారం జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్న మాట్లాడుతూ ఇప్పటికే వర్షాలు ఆలస్యం అయ్యాయని, ఇప్పటికైనా వానలు కురవాలని బొడ్రాయికి గంగమ్మ తల్లికి జలాభిషేకం చేయడం జరిగిందన్నారు. వర్షాలు పడాలని పాటలు పాడుతూ కోలాట నృత్యాలు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలన్నీ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయని వర్షం సకాలంలో పడితేనే పంటలు పండుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు మేడ ఆదిలక్ష్మి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృత్యువాత



నవతెలంగాణ -తాడ్వాయి

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృత్యువాత పడిన సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని బీరెల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.... బీరెల్లి గ్రామంలో కుడికాలు సరస్వతికి చెందిన పాడి గేదె మేత కోసం తీసుకెళ్లగా ఎస్సీ కాలనీలోని మినీ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌కు ప్రమాదవశాత్తు తాకి మృత్యువాతపడింది. దాని విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని, విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం తరఫున ఆదుకొని సహాయం చేయాలని బాధిత మహిళా రైతు సరస్వతి కోరారు. కాగా పాలు అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునే కుడికాలు సరస్వతికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు, పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

ములుగు జిల్లాలో రవాణా కార్యాలయ సేవలు ప్రారంభమం



జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో నూతనంగా ములుగు నుండి జంగాలపల్లి నేషనల్ హైవే రోడ్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ పక్కన అద్దె భవనంలో ఏర్పాటు చేసిన రవాణా కార్యాలయం, సేవలను ప్రాంతీయ రవాణా అధికారి వేణు, ఎంవీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా మొదటి డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పత్రాన్ని వాహన దారునికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి వాహనదారనికి వివిధ అవసరాల కోసం రవాణా సేవలు అందుబాటులో వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా ఏర్పడిన తర్వాత కేటాయించిన టిఎస్ 37 కోడ్ తోనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రాంతీయ రవాణా అధికారి వేణు, ఎంవిఐ శ్రీనివాస్, క్లర్క్ మాధవ్, కానిస్టేబుల్ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సుదీర్ఘ నిరీక్షణ.. ఫలించిన కళ..

ములుగును జిల్లాగా ప్రకటించినప్పటి నుండి ఒక్కొక్కటిగా సౌకర్యాలు మెరుగుపడుతూ వస్తున్నాయి. నాలుగేండ్లుగా జిల్లాలో రవాణా కార్యాలయం ప్రారంభించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ పూర్తిస్థాయిలో అవి ముందుకు కదలలేదు. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ప్రత్యేక చొరవతో జిల్లా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. గురువారం జిల్లా రవాణా కార్యాలయాన్ని ప్రారంభించడంతో అధికారికంగా రవాణాశాఖ సేవలు ములుగులో ప్రారంభం అయ్యాయి. సోమవారం నుండి పూర్తిస్థాయిలో సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. గతంలో రవాణాశాఖ సేవల కోసం జిల్లా ప్రజలు భూపాలపల్లికి వెళ్లవలసి వచ్చేది. వాజేడు, వెంకటాపురం, రాజుపేట, మంగపేట, ఏటూరునాగారం, తాడువాయి మండలాలకు చెందిన ప్రజలు రవాణా సేవల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించి భూపాలపల్లి చేరుకోవాల్సి వచ్చేది. అనేకసార్లు సాంకేతిక లోపాల వల్ల రవాణా



సేవలు నిలిచిపోవడంతో ప్రజల అవస్థలు వర్ణనతీతం గా మారాయి. దీంతో జిల్లా కలెక్టర్‌కు జిల్లా ప్రజలువిజ్ఞప్తులు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు రవాణా శాఖ సేవలుఅందుబాటులోకి రావడంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేగవంతమైన సేవల కోసం నిరంతర కృషి : ఎంవీఐ బరగాడి శ్రీనివాస్



ములుగు జిల్లా ప్రజలకు వేగవంతమైన నిరంతర సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బరగాడి శ్రీనివాస్ గురువారం వివరించారు. చాలా రోజులుగా పెండింగ్లో ఉన్న లైసెన్సులు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించుకునేందుకు అవకాశాలు మెరుగుపడ్డాయని ఆయన అన్నారు. రవాణా శాఖ సేవలను నిరంతరం అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతోనే ములుగు జిల్లా ప్రజల కల సహకారం అయిం దని అన్నారు. అతివేగం రోడ్డు ప్రమాదాలు అధికలోడుతో వెళ్లే వాహనాలపై దృష్టి సారించి ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ సహకారంతో తాము ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ సూర్యప్రతినిధికి వివరించారు.



చర్యలు తీసుకోవడంలో విఫలం

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యాధికారులు పూర్తిగా విఫలమయ్యారని, దీనికి బాధ్యులైన డీఎంహెచ్‌ఓపై పూర్తి విచారణ జరపాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానికంగా అనుమతులు లేకుండా ధనార్జన ధ్యేయంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకో వాలన్నారు. అనుమతులు లేకుండా, అనుమతులుండి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు విరుద్ధంగా నడిచే ప్రైవేటు హాస్పటల్స్‌పై నిఘా పెట్టాలన్నారు. అనుమ తులు లేకుండా నడిచే ఆసుపత్రులను సీజ్ చేయాలన్నారు. కొన్ని రోజుల క్రితం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి ధనసరి శ్రీరామ్ ని కలిసి విన్నవించామన్నారు. జిల్లాలో ఎన్ని హాస్పిటల్స్‌కు అనుమతులు ఉన్నాయో బహిరంగ ప్రకటణ చేయాలని కోరామన్నారు. ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదన్నారు. నిబందనలు పాటించని ప్రయివేటు ఆస్పత్రులు, సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుంటే పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ హకీమ్, జిల్లా కన్వీనర్ చొప్పదండి స్వర్ణలత, జిల్లా గర్ల్స్ కోకన్వీనర్ గడ్డం కవిత, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య నవీన్, జిల్లా నాయకులు ప్రత్యూష పాల్గొన్నారు.



ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అధ్యక్షుడు పుల్లూరి నరసింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అన్నారు. భారత ప్రజలకు లభించిన అమూల్యరత్నం అని కొనియాడారు. అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్లను అమలుపరచిన ఘనత ఈయనకే దక్కుతుందన్నారు. కార్మికశాఖ మంత్రిగా, నెహ్రూ మంత్రివర్గంలో పనిచేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి దళితుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలందరూ రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ పి శ్రావణ్, మబ్బు సురేష్, పుల్లూరి రాజు, రామ స్వామి, చిరంజీవి, పాల్, దేవేందర్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 37వ వర్ధంతిని గురువారం మండలంలోని పస్రా గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాజన సోషలిస్టు పార్టీ సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్ రావు వర్ధంతి కార్యక్రమంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఇన్‌చార్జి మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జి, దళితరత్న అవార్డు గ్రహీత ఇరుగు పైడి మాదిగ పాల్గొన్నారు. జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఆయన ఆశయాల సాధన కోసం మహనీయుల కలలుగన్న మహాజన రాజస్థాపన కోసం మందకృష్ణ నాయకత్వంలో ఉద్యమిస్తామని తెలిపారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల నాయకులు గడ్డం సారయ్య ,తిక్క దుర్గారావు,ఎనగందుల మొగిలి, తోకల రాంబాబు,పసుల భద్రయ్,నీలాల మల్లేష్ ,మునిగాల సాంబయ్య,వేల్పుల కష్ణ ,ఆతుకూరి నరేష్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీ

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండేలా చేపట్టిన ఈవీఎంల మొదటి స్థాయి తనఖీ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఈవీయం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి ప్రక్రియలో భాగంగా గురువారం మాక్ పోల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ముందుస్తుగా సిద్ధంగా ఉండేలా జూన్ 25 నుండి జూలై 6 వరకు ఎఫ్ఎల్‌సిని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వై వి గణేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి యస్ విజయభాస్కర్, రాజకీయ పార్టీల ప్రతినిదులు కాంగ్రెస్ రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు జి .శంకర్, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జిమ వి. శివ



సాయిరాం,వైఎస్ఆర్టీపి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఏ తిరుపతి, బిజెపి జిల్లా కార్యదర్శి సిహెచ్. మహేందర్ డిప్యూటి తహసిల్దార్లు, ఎస్.కె అనిస్ ఫాతిమా, జే మల్లేశ్వరరావు, జె మమతా, జె .సురేష్ బాబు, ఎం మహేందర్, ఆర్. చైతన్య జబ్బర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

సీజనల్ వ్యాధుల నివారణకి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొని మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో దోమలు అధికం కావడం వల్ల సీజనల్ వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఆదివారం విద్యా సంస్థల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీల్లో పిల్లల ఆరోగ్యం పై ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి రోజూ పిల్లల ఆరోగ్యంపై వార్డెన్‌లు నివేదిక సమర్పించాలని సూచించారు. మండలాల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రదర్శనల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య ప్రాధాన్యత పెంచాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోజు వచ్చే కేసుల వివరాలను వాట్సాప్ ద్వారా అందించాలని సూచించారు.ప్రతి గ్రామంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య, ఆరోగ్య కమిటీలను భాగస్వామ్యం చేస్తూ విస్తత ప్రచారం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నీరు



నిల్వ ఉండకుండా అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తత ప్రచారం కల్పించాలని, హెల్త్ మేళాలు ప్రత్యేక పారిశుధ్య డ్రైవులు నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యశాఖ చేపట్టాల్సిన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా మలేరియా అధికారి డా.ఉమాదేవి , డీసీహెచ్ఎస్ డాక్టర్ తిరుపతి, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బీసీ నిరుద్యోగ యువతకు రూ.లక్ష ఇవ్వాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీసీ కులాల్లోని నిరుద్యోగ యువతకు యువకులకు ప్రభుత్వం లక్ష రూపాయలు నిరుద్యోగ బంధు ఇవ్వాలని డీవైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు బొచ్చు సంజీవ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సంజీవ మాట్లాడుతూ బీసీల్లో 15 కులాల్లో ఉన్న యువత నిరుద్యోగం తో ప్రైవేటు కంపెనీల్లో, షాపుల్లో చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. యువతకి ప్రభుత్వం చేయూతగా ఉండే విధంగా లక్ష రూపాయలు ఇచ్చి వారి స్వయం ఉపాధికి సహకరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు పిట్టల అరుణ్, మాదాసు శ్రావణ, సిరిబలి జీవన్, గణేష్, అరవింద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ఇసుక క్వారీలో ఉపాధి కల్పించాలని వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో గ్రామస్తులకు ఉపాధి కల్పించాలని గురువారం సర్పంచ్ సుంకరి సత్తయ్య తోపాటు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల తహసీల్దార్ శ్రీనివాస్ కు వినపత్రాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్, గ్రామస్తులు మాట్లాడారు. తాడిచెర్ల మానేరు శివారులో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో నిరుపేద కూలీలకు,హమాలి కార్మికులకు,రైతు కూలీలకు ఉపాధి కల్పించకుండాపక్క జిల్లా పెద్దపల్లి ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామస్తులకు ఉపాధి కల్పించడం దుర్మార్గపు చర్య అన్నారు. తాడిచెర్ల పరిది ఇసుకను తోడేస్తూ గుత్తేదారు కోట్ల ప్రజాసొమ్మును దోచుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుఅదుపు లేకుండా ఇసుకను తొడయ్యడంతో భవిష్యత్ లో ప్రజలకు తాగు, సాగు నీటి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇప్పటికైనా గుత్తేదారు తాడిచెర్ల గ్రామస్తులకు ఇసుక క్వారీలో ఉపాధి కల్పించకుంటే ఇసుక క్వారీల తవ్వకాలను,రవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండి స్వామి పాల్గొన్నారు.

గిరిజన రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్

80 మంది లబ్ధిదారులకు పోడు భూమి పట్టాలు పంపిణీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

గిరిజన రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపిన మహా నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు గురువారం మండలంలోని అందుకు తండా గ్రామంలోని గిరిజన రైతులకు గురువారం పోడు భూముల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గిరిజన రైతులు తమ భూములకు పట్టాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు పోడు పట్టాలను అందిస్తామని ఎన్నికల వరకే హామీలు ఇచ్చినప్పటికీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో ప్రజలందరికీ న్యాయం జరగాలని ముఖ్యమంత్రి ఉద్దేశం అందులో భాగంగానే గిరిజన బిడ్డలకు ప్రభుత్వ పరమైన ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయి హక్కు కల్పిస్తూ పోడు పట్టాలను (శాశ్వత హక్కు పత్రాలను) అందించడం గొప్ప అంశమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోరుకునే మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పట్టాలను అందుకున్న ప్రతి ఒక్కరికి రైతు బంధు, రైతు భీమా, బ్యాంక్‌ల నుంచి రుణాలు పొందేలా పూర్తి స్థాయిలో హక్కు కలిగి ఉంటారని తెలిపారు. కొంతమందికి పోడు భూముల పట్టాలు రాలేదని నా దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఈ విషయంలో జరిగిన జాప్యంపై కలెక్టర్ తో మాట్లాడి మళ్ళీ సర్వే చేయించి పోడు భూమి పట్టాలను అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం ఎంతో కషి



చేస్తుందని అన్నారు. గిరిజనులకు 7 శాతం నుండి 10 శాతం వరకు రిజర్వేషన్ కి పెంచడం జరిగిందని గుర్తు చేశారు. అందరి సహకారంతో ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో మంచి పథకాలను ప్రవేశ పెట్టి పరిపాలనా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు మీ అండదండలు ఉంచి మళ్ళీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజల్ని కోరారు. దాదాపు 80 మంది లబ్దిదారులకు పోడు భూమి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు చప్పట్లతో కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గిరిజన కుటుంబాలు,అధికారులు పాల్గొన్నారు.



ప్రమాదాల నివారణ పట్ల అవగాహన

నవతెలంగాణ-గణపురం

సింగరేణి కార్మికుల కు ప్రమాదాలు జరగకుండా వాటిని నివారించేందుకు 'నా భద్రత నా బాధ్యత.. నా భద్రతే నా కుటుంబ భద్రత' అనే అంశంపై గురువారం కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ భాను ప్రసాద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రక్షణతో పని చేసే విధానంలో ఎస్ఓపిలను తప్పక పాటించాలని అన్నారు. గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పని స్థలంలోనే కాకుండా ఇంటి వద్ద ప్రయాణం చేసేప్పుడు డ్యూటీకి వచ్చేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పని స్థలంలోనే కాకుండా ఇంటి దగ్గర కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాలు జరగకుండా అందరూ జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రాజెక్టు మేనేజర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా గనిలో కంటే బయట ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని అన్నారు. వీటి మీద శ్రద్ధ వహించాలని కార్మికులకు సూచించారు. కార్మికులందరూ రక్షణతో ఉత్పత్తి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో బ్లాస్టింగ్ ఇన్‌చార్జి ఉమామహేశ్వరరావు, ఇంజనీర్ కరుణాకర్, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్లు మాదాసు సుదర్శన్, శ్రీనివాస్, రాజబాబు, పిట్ సెక్రటరీలు శ్రీకష్ణ రెడ్డి, పాక శ్రీనివాస్, కార్మికులు, సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు..



సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు అయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం సబ్ రిజిస్టర్ తస్లీమా మహమ్మద్‌ను ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాట్లాడుతూ...జిల్లా ఏర్పడి 5 సంవత్సరాలు దాటినా కూడా జిల్లాలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ లేబర్ ఆఫీస్ లేకపోవడం వల్ల జిల్లా నలుమూలల నుండి ములుగు జిల్లా పోయే క్రమంలో సామాన్య జనాలు తీవ్ర ఇబ్బందులు పడేవారని అన్నారు. ఇప్పుడు జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏర్పాటు అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్, భూపాలపల్లి మండల అధ్యక్షుడునెరుపటి అశోక్, నాయకులు పసుల కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జి శీలపాక నరేష్, సదిరం రాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై అటవీశాఖ అధికారుల దాడి సరికాదు

సిపియుఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అన్యం పుణ్యం ఎరుగని గిరిజనులపై అటవీశాఖ అధికారుల దాడి సరైనది కాదని సీపీయూఎస్ఐ భూపాలపల్లి, ములుగు జిల్లాల కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం గండి కామారం గొల్లపల్లి, గ్రామంలో బతుకు దెరువు కోసం చత్తీస్గఢ్ నుండి వలస వచ్చిన ఆదివాసి గుత్తి కోయ లను గురువారం ఎలాంటి నేరం లేకుండా భూపాలపల్లి ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా ఇండ్లలో ఉన్నవారిని పట్టుకొని ఫారెస్ట్ ఆఫీసుకు తీసుకువచ్చి ఒక రూమ్ లో నిర్బంధించారని అన్నారు. గిరిజనులను ఎందుకు తీసుకువచ్చారని ఫారెస్ట్ అధికా రులను అడుగుదామని ఆఫీసుకు వస్తే అటవీశాఖ అధికారులు ఏం తెలియదని వాళ్ళు వేరే రాష్ట్రం వారని,



ఇక్కడ ఉండి జీవించడానికి వీల్లేదని కఠినంగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగంలో మానవుడు భారతదేశంలో జీవించడానికి బతుకుతెరువు కోసం ఎక్కడైన జీవించే హక్కు ఉందని అన్నారు. ఇలా వారికి నచ్చజెప్పి ఆదివాసీలను బయటకు తీసుకురావడం జరిగిందన్నారు. అమాయకులైన ఆది వాసీలను వాళ్ళ రాష్ట్రంలో బ్రతకలేని పరిస్థితిలో బతుకుతెరువు కోసం తెలంగాణకు వచ్చారని అన్నారు. కానీ, ఇక్కడ ఫారెస్ట్ అధికారుల ఆగడాలు ఆగడం లేదన్నారు. పోడు ఆదివాసీలకు ప్రభుత్వం పట్టాలు ఇస్తున్నామని చెబుతూనే మరోపక్క గిరిజనుల ఆదివాసీలపై దాడులు చేస్తూనే ఉందన్నారు. జిల్లా కార్యదర్శి రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెండ్యాల దేవరాజ్, డిబిఆర్ఎస్ అధ్యక్షుడు జాడిఘట్టన్న, డి బి సి ఆర్ ఎస్ అధ్యక్షుడు ధారకొండ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు బాబన్న నరేందర్ ఉన్నారు.

SHRIRAM Commercial Vehicle Finance | వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

SNO	VEHICLE NO	YEAR	VEH DISCRIPTION
1	TS17G-3154	2019	KUBOTA MU4501
2	AP15TA-4795	2010	TATA LPT 3118 CUMM
3	TS25F-0946	2016	VERITO BS4 1.5 D4 DIESEL 5 S
4	TS25B-9686	2014	INDICA VISTA LS TDI BS3 DIESEL 5 S
5	TS07JB-3890	2014	ERTIGA VDI BS4 DIESEL 7 S
6	TS25TS5319	2020	AL DOST PLUS BS6

AUCTION DATE : 08-07-2023
VENUE : SHRIRAM AUTO MALL WARANGAL.
PUNNEL CROSS ROAD, BOLLIKUNTA , WARANGAL
SHRIRAM FINANCE LTD..
D.NO.9-317/E, 1st FLOOR, NEAR JAYARAM GODOWN,
MAIN ROAD, MULUGU , DIST : MULUGU - 506343
CELL : 7702785091, 9700100937

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన ఆరేల్లి అశోక్ ఇటీవల అకాల మరణంచెందగా గురువారం బిఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అశోక్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారం మృతుని కుటుంబానికి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలమాస సారయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు బొమ్మెర అశోక్, యూత్ ఉపాధ్యక్షుడు కోల శ్రీకాంత్, వార్డు సభ్యుడు దేవరాజు, యూత్ నాయకులు దికొండ సంపత్, శివరాత్రి అశోక్, గూబ సంపత్, భరత్, సురేష్, ఫణికుమార్, సంతోష్, యుగేందర్, రాజు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటేలా విద్యాసామర్థ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాశాఖనోడల్ అధికారి సజన్ తేజ కోరారు. మండలంలోని అప్పల్‌రావుపేట, అలంకానిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలు, అప్పల్‌రావుపేట, బోల్లికొండ, అలంకానిపేట ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన తనిఖీ చేసివిద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరీక్షించారు. మనఊరు మన బడిలో చేపడుతున్నపనులను ఆయన పరిశీలించి హెచ్‌ఎంలు, సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్‌లతో సమన్వయంచేసుకొని ఈనెలలోపు పనులు పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్, బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రం లో వైద్య దంత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అయింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాలకు గాను ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం గురువారం ప్రకటన విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో కన్వీనర్ కోటాసీట్లను భర్తీ చేయనున్నారు. జాతీయ స్థాయి అర్హత పరీక్ష నీట్ 2023 లో అర్హత సాధించిన అభ్యర్థులు నమోదు చేసుకోవాలని తెలిపారు. జూలై 7 ఉదయం 8 గంటల నుండి 14న సాయంత్రం 6 గంటల వరకు అభ్యర్థులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత దరఖాస్తు పూర్తి చేయడంతో పాటు అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలను స్కాన్‌చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులు , ధ్రువపత్రాలను యూనివర్సిటీ పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. మెరిట్ జాబితా విడుదల అనంతరం వెబ్ ఆప్షన్లకు యూనివర్సిటీ మరో ప్రకటన జారీ చేస్తుంది. తదనుగుణంగా అభ్యర్థులు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లు నమోదు చేసుకోవాలిసి ఉంటుంది.ప్రవేశాలకు సంబంధించి అర్హత ఇతర సమాచారానికి యూనివర్సిటీ వెబ్ సైట్ **www.knruhs.telangana.gov.in** లో సందర్శించాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని జీఎంకు వినతి



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేటకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దక్షిణమధ్య రైల్వే జనరల్‌మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం అయోధ్య పురంగ్రామమందు నిర్మించనున్న రైల్వేపరిశ్రమ శంకుస్థాపన పనులను సందర్శించడానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, ఉద్యోగాలలో స్థానికులకు అవకాశాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రకటన చేయకుండా ప్రధాని మోడీవరంగల్ పర్యటనకు రావడానికిప్రజలు తీవ్రంగా వ్యతిరేకస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం కక్ష్యాపూరితంగానే విస్మరిస్తున్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాకుండా కేవలం వ్యాగన్ల మరమ్మతులు చేసేసెంటర్‌ను కేటాయించి శంకుస్థాపనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రావడం సరికాదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు కొరకు భూములు కోల్పోయిన స్థానిక రైతులకు ఉద్యోగాలలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విధాలుగా అర్హత కలిగిన కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని రైల్వే జీఎంను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర రావు, పీఎసీఎస్ చైర్మన్ చైర్మన్ వనం రెడ్డి, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ సంపత్ రెడ్డి,నాయకులు రైతులు తదితరులు పాల్గోన్నారు.

దురంహంకార మోదీ గో బ్యాక్

హన్మకొండ లో ప్రజా సంఘాల నిరసన



నవతెలంగాణ-హన్మకొండ

దేశ ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న దురహంకార ప్రధాని మోడీ గో బ్యాక్ అంటూ హన్మకొండ జిల్లా కేంద్రం అంబెద్కర్ సెంటర్‌లో విసికెపార్టీ, ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేసారు. మోడీ వరంగల్ పర్యటనను వ్యతిరేకిస్తూ విముక్త చిరుతల కక్షి పార్టీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన నిరసన కార్యక్రమం జరిగింది. విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం విభజన చట్టంలో పొందుపరచిన హామీలను ఒక్కటీ నెరవేర్చలేదని అన్నాడు. కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేదని, ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయకుండా మోడీ వరంగల్ ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. మణిపూర్‌లో నాగాలు, కుకీలను చంపుతూ వరంగల్ కు ఎలావస్తాడని, మహిళా రెజిలర్లకు న్యాయం చేయలేదని, ఆదివాసులు, దళితులను, ముస్లిం మైనారిటీలను హింసించేవాళ్లను కాపాడుతూ వరంగల్‌కు ఎలా వస్తాడని ఆయన ప్రశ్నించాడు. వరంగల్ ప్రజలు మోదీ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చాడు.

బిసిజనగణన చేయని మోదీ హన్మకొండ గడ్డమీద ఎలా అడుగుపెడుతాడని బిసి స్టడీ ఫోరమ్ చైర్మన్ సాయిని నరేందర్ ప్రశ్నించాడు. జంతువుల లెక్కలు తీస్తున్న మోడీ ప్రభుత్వం బిసి జనగణన చేయకుండా జంతువుల కన్నా హీనంగా చూస్తున్న మోడీని బిసిలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బిసి లకు మండల్ ఇచ్చిన రిజర్వేషన్లకు తూట్లు పొడిచిన మోడీని బిసిలు అడ్డుకోవాలన్నారు. మణిపూర్ మారణకాండకు నైతిక బాధ్యత వహించి నరేంద్ర మోడీ రాజీనామ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, విసికె హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్, ప్రధాన కార్యదర్శి శనిగరం మహేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి, బిఎస్‌పి నాయకులు కన్నం సునీల్, దరిగి ధనరాజ్, డాక్టర్ వేల్పుల శంకర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జె. జె స్వామి, ఎగ్గడి సుందర్ రామ్, సింగారపు అరుణ, శ్రీవాణి, పగిడిపాటి అనుష పాల్గొన్నారు.

విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు నెరవేర్చాలి

కోచ్ ఫ్యాక్టరీ సాధించేంతవరకు ఉద్యమం చేస్తాం



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన మూడు హామీలను వెంటనే కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని, కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి వైస్ చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్, ఎంపీ పసునూరి దయాకర్‌లు అన్నారు. కాజీపేట ప్యారడైస్ ఫంక్షన్‌హాల్‌నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైల్వే పరిశ్రమల శంకుస్థాపన, వరంగల్ నగర పర్యటనకు ఈనెల 8న దేశ ప్రధాని నరేంద్ర మోడీవస్తున్నాడని, తెలంగాణ విభజన చట్టంలో పొందపరచిన మూడు హామీలను నెరవేర్చి నరేంద్రమోడీ వరంగల్ నగరానికి రావాలన్నారు. వరంగల్ జిల్లా వాసులనాలుగు దశాబ్దాల కల కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నీ కేటాయించకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టడం సరికాదన్నారు. అన్ని విధాలుగా అనుకూలంగాఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. రైల్వే పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం దశలవారిగా భూమి అప్పగించిందన్నారు. రైల్వే పరంగా కేంద్ర ప్రభుత్వం కాజీపేటకు తీరని అన్యాయం చేస్తుంది అన్నారు.

ఐదేళ్ల పాలనలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విభజన హామీలపై ఒక్కసారి కూడా సమావేశాలు నిర్వహించలేదని కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా పిఓహెచ్ వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ పరిశ్రమలు కేటాయించి శంకుస్థాపన చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. రైల్వే పరిశ్రమలు మూడు నెలల్లో పనులు పూర్తి జరిగేనా అనే ఆలోచనలో ప్రజలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, నాయకులు నార్ల గిరి రమేష్, సుంచు కృష్ణ, ఎండి సోనీ తదితరులు పాల్గొన్నారు.

యువత సామాజిక సేవలో ముందుండాలి : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం సౌజన్యంతోవరంగల్‌జిల్లా కలెక్టర్‌ఆదేశాలమేరకు, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ వడ్డేపల్లి పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి యువఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పింగిలి కాలేజ్ స్టూడెంట్స్ తయారు చేసిన నూతన టెక్నాలజీకి సంబంధించిన స్టాల్స్‌ను ఎంపీ పసునూరి దయాకర్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగాహాజరైన చీఫ్‌విప్, ఎంపీలు మాట్లాడుతూ యువతపైనే దేశభవిష్యత్తు ఆధారపడిఉందని యువత లేకుంటే నవత లేదని నవత లేకుంటే నాగరికత లేదని యువత మన దేశ ఔన్నత్యాన్ని కాపాడే గొప్పవనరుఅన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం కళాకారులకు వారి ప్రతిభ వెలికి తీయడానికి గొప్ప వేదిక అని ఈ అవకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని కోరారు. తాను కూడా ఒక కళాకారుడినేనని తన కళే తనని ఎంపీ స్థానంలో నిలబెట్టిందని అదేవిధంగా కళాకారులు కూడా తమ ప్రతిభకు పదునుపెట్టి ఉన్నతస్థానంలో నిలవాలని కోరారు.

డీఆర్‌డీవో పీడీ ఆకవరం శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర సిద్ధించి 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా స్వాతంత్ర పోరాటస్ఫూర్తిని, ఆదర్శాలను, విలువలను వ్యాప్తి చేయడానికి, విభిన్నసంస్కృతుల మధ్య ఐక్యతను సాధించేందుకు కృషి చేయాలని తెలియజేశారు. జిల్లాస్థాయిలో సాంస్కృతిక, వక్తృత్వ, పెయింటింగ్, పద్య రచన మరియు మొబైల్ ఫోటోగ్రఫీ అనే 5 రకాల పోటీలు నిర్వహించినట్లు ఎన్‌వైకే జిల్లాయువజనఅధికారి చింతల అన్వేష్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ విద్యతోపాటు విద్యార్థులు తమ సాంస్కృతిక నైపుణ్యాలను వెలికితీయాలని అప్పుడే సంపూర్ణ మానవునిగా ఎదుగుతారని తెలియజేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. విజేతలు రాష్ట్రస్థాయిలో జరిగే యువజన వత్సవాల్లో పాల్గొంటారని జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరిప్రసాద్, ఫీల్డ్‌పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ స్వప్నమాధురి, పింగిళి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుభాషిని ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాధిక రాజేశ్వరి మంగమ్మ ప్రోగ్రాం ఆర్గనైజర్ జక్కి శ్రీకాంత్ జాతీయ యువజన అవార్డు గ్రహీతలు డాక్టర్ ఆకులపల్లి మధు, అజాం, పలుశాఖల అధికారులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని వి ద్యార్థులు 500 మంది వరకు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలి

సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి




నవతెలంగాణ-కాజీపేట

కేంద్రంలోని బీజేపి ప్రభుత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా దేశ సమైక్యత, సమగ్రత కోరకు సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి అన్నారు.హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతన 49 వ డివిజన్ ప్రగతినగర్ లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆవరణంలో సిపిఐ(యం) పార్టీ హన్మకొండ సౌత్ మండల రాజకీయ శిక్షణ తరగతులు గురువారం రెండవరోజు పార్టీ కార్యక్రమం విశిష్టత అంశం పై బొట్ల చక్రపాణి, పార్టీనిర్మాణం ప్రజాసంఘాల పనిపద్ధతులపై సారంపెల్లి వాసుదేవరెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మతాలు, కులాల పేరుతో సమాజంలో మతచిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో ప్రజా సంక్షేమ పాలన కొరవడిందని, కేవలం అదానీ అంబానీలకు దేశ సంపదను కట్టపెట్టేందుకు మోడీపాలన కొనసాగుతుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, సింగరేణి, రైల్వేలు తదితర సంస్థలను ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతోందని, శ్రామికులు కష్టజీవుల నుండి ఉద్భవించిందే ఎర్రజెండా సీపీఎం పార్టీ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమానికి పాటుపడాలని కోరారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మాట ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికీ ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు. నిరు

పేదలకు లక్షలాది ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన కేంద్రం కేవలం బడా పెట్టుబడిదారుల జేబులు నింపేందుకు జీఎస్టి పేరుతో పేదలను అధిక పన్నుల భారం మోపి పేద, బడుగు బలహీన వర్గాలకు తీరని మోసం చేశారన్నారు. కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రధాని మోడీని గద్దె దింపేందుకు దేశ వ్యాప్తంగా ప్రజాస్వామిక పార్టీలు బీజేపీ మినహా ఇతర ప్రతిపక్ష పార్టీలు ఏకమై కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట చరిత్రలో వైద్య కళాశాల మైలు రాయి : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట చరిత్రలో వైద్యవిద్యా బోధన కళాశాల మైలు రాయిగా నిలిచిపోతుంది. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రాబోయే మూడు నెలల్లో నెరవేర్చి తీరుతాం. నర్సంపేటకు వైద్య కళాశాల రావడం వెనుక అవిశ్రాంత కృషి దాగి ఉంది. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అధిక ప్రాధన్యతనిచ్చి సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుకు జీవితాంతం రుణపడి ఉంటా..ఆనాతీ కాలంలోనే అభివృద్ధి చెందడం..వైద్య కళాశాల మంజూరుపై ప్రధాన ప్రతిపక్షపార్టీలు కనీసం స్వాగతించే సంస్కారం లేకపోవడం దురుదృష్టకరం..అభివృద్ధికి సృష్టించిన ఆటంకాలు, కుట్రలు, కోర్టుల్లో తీసుకొచ్చిన స్టేలు పై ఇంటింటా చెబుతాం, ప్రజల మద్దతుతో తిప్పికొడుతాం' అంటూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 83ద్వారా నర్సంపేటకు వైద్య కళాశాల మంజూరు చేయడంపై హర్షం వెలుబుచ్చుతూ ఈ అరుదైన అవకాశం ఇవ్వడంపై సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకు నియోజకవర్గ ప్రజల పక్షానా ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు. నర్సంపేట చరిత్రలో వైద్య కళాశాల మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. సాగు నీటి, విద్యా, వైద్య రంగాల్లో నర్సంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందువరసలో నిలిచిందన్నారు. ఆనతికాలంలోనే అభివృద్ధి సాధించడంపై సామాన్యుల్లో కూడా చర్చ సాగుతుండడం సంతృప్తినిస్తుందని తెలిపారు.నాలుగున్నర యేండ్ల స్వల్పకాలంలో ఎన్నో అనుకూలమైన పరిస్థితులు ఎదురైనా..ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైనా సాగు నీరు, విద్యా, వైద్యం ప్రతి రంగంలో నియోజకవర్గం ముందడుగు వేసిందన్నారు. కొందరు అనేకమార్లు ఓట్లేంచుకున్న నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా..అభివృద్ధిని అడ్డుకోవడానికి కోర్టుల్లో స్టేలు తీసుకొచ్చి ఆటంకాలు సృష్టించినా దాన్ని అధికమించామన్నారు. విజన్‌తో ముందుకు సాగుతూ అవిశ్రాంత కృషి వల్లనే అభివృద్ధి సాధ్యపడిందని చెప్పారు.

2014లోనే తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి సాధ్యపడేదని అభిప్రాయపడ్డారు. ఈ ఆనతికాలంలో చేపట్టిన అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో గొప్పదని ఇది ప్రజలఅభివృద్ధి అని అభివర్ణించారు. వైద్య బోధన కళాశాల కేటాయింపుతో 250 పడకల జిల్లా ఆసుపత్రి 450 పడకల సామార్థ్యానికి విస్తరణ చేయనున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి అనుబంధంగా నర్సింగ్ కళాశాల కూడా మంజూరైందన్నారు. నాడు ప్రముఖఫార్మ కంపెనీ అధినేత దొడ్డ మోహన్ రావు సహకారంతో భూములను సేకరించడం వల్లనే వైద్యరంగం నుంచి ఇన్ని అవకాశాలు సాధ్యపడిందని తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థులకు అందుబాట్లో ఉన్నత చదువులు అందుబాట్లోకి వచ్చాయన్నారు. ఇప్పటికే 134 రకాల రోగ నిర్ధారణ పరీక్షలకై టీహబ్‌ను ప్రారంభించుకున్నామని రూ.30 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు కాబోతుందన్నారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాల ప్రకారం వైద్యవిద్యకళాశాల, ఆసుప్రతిలో తీర్చిదిద్ది మెరుగైన అవకాశాలను కల్పిస్తామన్నారు.ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటి కిషన్, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, కాట్ల భద్రయ్య, నెక్కొండ ఎంపీపీ రమేష్, గోనె యువరాజు, తూటి శ్రీనివాస్, వంగేటి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ సహా 11మంది నిందితులు అరెస్టు



నవతెలంగాణ-వరంగల్

ప్రేమవివాహం చేసారని యువతి తరుపు బంధువులు యువకుడితోపాటు అతని స్నేహితుల ఇళ్ళకు నిప్పుపెట్టిన సంఘటనలో సర్పంచ్‌సహా 11 మంది నిందితులను నర్సంపేట పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి ఐదు ద్విచక్రవాహనాలు, పది సెల్ ఫోన్‌లు, రెండు గొడ్డళ్ళు, మూడు వేటకోడవళ్ళు, కర్రలు, డీజిల్ డబ్బాలను పోలీసులు స్వా ధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మండల రవీందర్, మండల రాజమౌళి, మండల శ్రీను, మండల రమేష్, మండల పైడి, మండల సదయ్య, మండలరాజు, మండల శివ, గడ్డలవిష్ణు, మండలరాజు, మండలసదయ్యవున్నారు. ఈ అరెస్టు సంబంధించి ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్ వివరాలను వెల్లడిస్తూ ఇటికాల పల్లి సర్పంచి మండల రవీందర్ కుమార్తె కావ్య హనుమకొండలో బీటెక్ చదువుతోంది. రెండేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన జాలిగం రంజిత్ అనే యువకుడితో ఏర్పడిన పరిచయం ప్రేమగామారింది. వీరిద్దరు గతనెల 30న దేవాలయంలో వివాహం చేసుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేని యువతి తండ్రి గ్రామ సర్పంచ్ మండల రవీందర్‌తోపాటు అతని తరుపున బంధువులు మంగళవారం అర్ధరాత్రి సూమారు 2గంటల సమయంలో ప్రేమ వివాహం చేసుకున్న యువకుడు రంజిత్ ఇంటితో పాటు ప్రేమ పెళ్ళికి సహకరించారని యువకుడి మిత్రుల ఇండ్లపై దాడులకు పాల్పడి నిప్పుపెట్టారు. సంఘటనతో లక్షల్లో ఆస్తినష్టం జరిగిందని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసునమోదు చేసుకున్న నర్సంపేట పోలీసులు దర్యాప్తు చేపట్టారని తెలిపారు. బుధవారం సాయంత్రం నిందితులు నర్సంపేట శివారు ఖానాపూర్ వెళ్ళేమార్గంలో వున్నట్లుగా సమాచారం అందడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా పాల్పడిన నేరాన్ని అంగీకరించారు.

నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన నర్సంపేట ఏసీపీ, సంపత్‌రావు, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఇతర పోలీస్ సిబ్బందిని డీ సీపీ అభినందించారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చేనేత జౌళి శాఖ ఏడి రాఘవరావు



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారని చేనేత జౌళిశాఖ ఏడి రాఘవరావు అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో గురువారం చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఏడి రాఘవరావు పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేనేత మిత్ర, నేతన్న భీమా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కొనియాడారు. చేనేత వస్త్రాలకు తయారీ చేసే ముడుకు సరుకుల సబ్సిడీ గురించి వివరించారు.

కార్మికులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్లు బోట్టు వెంకటేశ్వర్లు, బిజ్జా వెంకటేశ్వర్లు, టెస్కో డిఎంఓ హరిప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, చేనేతసొసైటీ పాలకవర్గ సభ్యులు బాసాని సాంబయ్య, బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, దాసరి సమ్మయ్య, దిడ్డి ప్రభాకర్, బాసాని సమ్మక్క, మెండు సమ్మక్క, చైర్మన్ దాసరి కుమారస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన బందోబస్తుపై అడిషినల్ డీజీపీ సమీక్ష



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 8వ తారీకున వరంగల్ వస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డిజిపి విజయ్ అధ్వర్యంలో డిఐజి, ఎస్పీలు, ఏఎస్పీ స్థాయిలో అధికారులతో గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా భారత ప్రధాని పర్యటిస్తున్న ప్రాంతాల్లో పోలీసులు చేపట్టిన భద్రత ఏర్పాట్ల వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ అడిషనల్ డిజిపికి వివరించారు. ముఖ్యంగా ప్రధాని భద్రత కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందుస్తు చర్యలతో పాటు, హెలిప్యాడ్, రోడ్డుబందోబస్తు, భద్రకాళి దేవాలయం, బహిరంగ సభలవద్ద ఏర్పాటు చేయాల్సి భద్రత ఏర్పాట్లతో పాటు నిర్వహించాల్సిన విధులపై అడిషినల్ డిజిపి అధికారులకు పలు సూచనలు చేసారు.

ఈ సమావేశంలో డిఐజిలు సత్యనారయణరెడ్డి, రమేష్‌నాయుడుతో పాటు కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎస్పీలు, ట్రైనీ ఐపిఎస్‌లు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నో ఫ్లై జోన్‌గా వరంగల్, హనుమకొండ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 8న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు. భారీ భద్రత ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగం ప్రధాన మంత్రి పర్యటించే ప్రాంతాల్లో గగనతలాన్ని నో ఫ్లై జోన్ ప్రకటిస్తూ వరంగల్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీచేసారు. ఈ ఉత్తర్వులను అనుసరించి ప్రధాన మంత్రి భద్రత దష్ట్యా నేటి నుండి 8తారీకు వరకు వరంగల్, హనుమకొండ నగరానికి 20 కిలో మీటర్ల వ్యాసార్థంలో గగనతలాన్ని నో ఫ్లై జోన్ గా ప్రకటించడం జరిగింది. కావున డ్రోన్, రిమోట్ కంట్రోల్తో పనిచేసే మైక్రో లైట్ ఎయిర్ క్రాఫ్ట్, పారాగ్లైడర్ లాంటివి ఎగరవేయడం పూర్తిగా నిషేధించబడ్డాయి. ఎవరైన వ్యక్తులుగాని, సంస్థలుగాని ఉత్తర్వులను అతిక్రమించినట్టయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసారు.

ట్రై సిటీ పరిధిలో 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అలాగే భారత ప్రధాని పర్యటన సందర్భంగా ట్రై సిటీ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసారు. ఈ ఉత్తర్వులను అనుసరించి గుమికూడటం, ర్యాలీ, సభలు, సమావేశాలు నిర్వహించడం, మైకులు, స్పీకర్లు ఏర్పాటు చేయడంపై నిషేధించడం అమలు చేయబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నిషేదం రేపు ఉదయం 6గంటల నుండి 8 తేదీ సాయంత్రం 6గంటలకు అమలులో వుంటుందని. ఈ ఉత్తర్వులను అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-ఖానాపురం

పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ వ్యక్తిమృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని బుధరావుపేటలో చోటుచేసుకుంది. ఎస్సై పిట్టల తిరుపతి అందించిన వివరాల ప్రకారం బుధరావుపేటకు చెందిన షేక్ లతీఫ్ (60) గతంలో యాక్సిడెంట్ అవడంతో అప్పటినుండి ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో తాళలేక మనస్థాపానికిగురై బుధవారం పురుగుల మందుసేవించి జాతీయ రహదారి 365పై పడిపోవడంతో గమనించిన కుమారుడు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించడంతో గురువారం చికిత్స పొందుతూ మరణించారని, కుమారుడు షేక్ సుబాన్‌బి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రణయ్ భాస్కర్‌కు చీఫ్‌విప్ ఘన నివాళి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మాజీ మంత్రివర్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా సుబేదారి ప్రణయ్ మార్గ్‌లోని ప్రణయ్ భాస్కర్ స్మారక స్థూపనికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ గురువారం నివాళులర్పించారు. దివంగత మాజీ మంత్రి వర్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా వడ్డేపల్లి ప్రణయ్ పార్క్‌లో ప్రణయ్ భాస్కర్ అభిమానులు, కార్యకర్తలతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా అభివద్ధి కొరకు, ప్రతేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేశారు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన గొంతుని వినిపించారని అదే విధంగా ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంత రైతులకార్మికుల హక్కుల కోసం,సంక్షేమం కోసం కృషి చేసి తెలంగాణ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు,ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు అని తెలిపారు.

NAME CHANGE

I, **PACHIMATTLA CHERANJEEVI,** S/o. **PACHIMATTLA RAJAIAH,** (Old Name) R/o. H.No. 1-16, Pothugal Village, Mogullapalli Mandal, Jayasankar Bhupalpally District. T.S. I have changed my name and henceforth called as **BOLLEPALLI CHIRANJEEVI,** S/o. **BOLLEPALLI RAJAIAH** (New Name) for all Purposes.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 257 of 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, HUZURABAD-2 Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years,R/o. Karimnagar.
... Disputant
AND
JATOTH VENKATESH & others
... Opponents
1. Mr. JATOTH VENKATESH, S/o. Hanma, aged about: 23years, Occ: Business, R/o. H.NO. 5-74,REDYA NAYAK THANDA,KONDAPOOR Maddur, WARANGAL 506367,TELANGANA.
6 . JATOTH HANMA, S/o. Bojya, aged about 53 years, Occ: Agriculture, R/o. H.NO. 5-74,REDDYANAIK THANDA, KONDAPUR,Maddur Warangal 506367, TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

తొర్రూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.సరస్వతి



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా పి.సరస్వతి బాధ్యతలు చేపట్టారు. హైదరా బాదు నుండి తొర్రూరు మునిసిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చారు. ఇన్ ఛార్జ్ కమిషనర్‌గా ఉన్న స్థానిక ఎంపీడీవో సింగారపు కుమార్ నుండి గురువారం చార్జి తీసుకున్నారు. తొర్రూరు మున్సిపాలిటీకి తొలి మహిళా కమిషనర్‌గా రావడం విశేషం.

సోషల్ ఆడిట్ పై సమీక్ష



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించి సెంట్రల్ టీమ్ వారు సోషల్ ఆడిట్ గురువారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో మల్లిఖార్జున్, ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి, ఎస్ఆర్‌పీ యాదగిరి, టీం సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ప్రభాకర్‌గౌడ్ నియామకం



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌ను ఏకాగ్రీవంగా నియమించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈనియామకం పట్ల హర్షవర్ధన్ ప్రకటించి అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం టపాసులు కాల్చి అనంతరం స్థానిక విశ్రాంతి భవనంలో కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌కి కార్యకర్తలు ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచారు. నూతన అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి డీసీసీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాధాలు నా నియమానికి సహకరించారన్నారు. నాపై బాధ్యత పెట్టినందుకు పార్టీ అభివృద్ధికి ప్రజలకు అందరికి అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిరంతరం ఏ ఆపద వచ్చినా 24 గంటలు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలు పాలుపంచుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నెల్లికుదురు మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి కార్యకర్తలను కలుసుకొని వారిని చైతన్యవంతులు చేసి ఈ మండలం నుంచి అధికమెజార్టీ ఇచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుమ్మరికుంట్ల మోనేందర్, వారిపల్లి పూర్ణచందర్. సల్లు పూర్ణచందర్, రత్నపురం యాకయ్య హెచ్.మల్లేష్, లింగనాయక్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు న్యాయం చేయాలి

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-గూడూరు

అర్హులైన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు అందించాలని గుండెంగ, రామ్‌సింగ్ తండాలకు చెందిన గిరిజనులతో ఎంపీటీసీ బోడ కిషన్, రామ్ సింగ్ తండా సర్పంచ్ మంగీలాల్‌లు గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గుండెంగ, రామ్‌సింగ్ తండాల్లో అర్హులైన గిరిజనులు వారికి భూమి విస్తీర్ణం ఎక్కువ ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని, కొద్ది మొత్తంలో హక్కు పత్రాలు రావడం అన్యాయానికి గురిచేసారని గిరిజనులు వాపోయారు. తక్షణమే మళ్లీ సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో హక్కు పత్రాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతుండడంతో ఎంపీడీవో రోజా రాణి సెలవుల్లో ఉండడంతో సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ ఎమ్.అశోక్‌కుమార్ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని గిరిజన రైతులతో మాట్లాడారు. పూర్తిస్థాయిలో గ్రామాల నుండి వచ్చిన నివేదికలను పరిశీలించి అర్హులైన గిరిజనులందరికి హక్కు పత్రాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

సూర్యుడు అస్తమిస్తున్న వేళ.. ఆకాశంలో అద్భుతం..



నవతెలంగాణ-కొత్తగూడ

సూర్యుడు అస్తమిస్తున్న వేళ ఆకాశంలో అద్భుతం చోటు చేసుకుంది. ఇన్ని రోజులు ఎండవేడిమితో ప్రజలు అల్లాడిపోయారు. దీంతో భగ్గుమంటున్న సూర్యుడిని చూడాలంటేనే ప్రజలు అల్లాడి పోయేవారు. కాని ఎవరూ చూడని అద్భుతం ఆకాశంలో ఆవిష్కృతమైంది. గురువారం సాయంత్రం అస్తమిస్తున్న సూర్యుడికి మేఘాలు అడ్డురావడంతో చుట్టూ సూర్య కిరణాలు ప్రకాశిస్తుండటంతో కొత్తగా కనిపిస్తున్న సూర్యుడిని "నవతెలంగాణ" కెమెరా క్లిక్ మనిపించింది.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని హెల్పర్ మృతి



నవతెలంగాణ-గార్ల

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొని ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై బానోతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన నూతలపాటి శ్రీనివాసరావు(47)కరెంటు హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మద్దివంచ గ్రామంలో ఉదయం విధులు ముగించుకుని గార్లలో ఉన్న తన భార్య ఉమను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని భోజనం చేయడానికి ముల్కనూరు వైళ్తుండగా అంజనాపురం క్రాస్‌రోడ్డు సమీపంలో సత్యనారాయణపురం నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న గార్లకు చెందిన బి.అరవింద్‌కుమార్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో శ్రీనివాసరావు అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. మృతుడి భార్య ఉమ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టమ్ నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అధికార బలంతో కాంగ్రెస్ ఫ్లెక్సీల తొలగింపు

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



నవతెలంగాణ-తొర్రూరు

అధికార బలంతో అపోజిషన్ పార్టీల ఫ్లెక్సీలు పట్టణం మొత్తం మునిసిపాలిటీ కార్మికుల చేత అధికారులు తొలగించడం అన్యా యమని తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ తెలంగాణ జనగర్జనకు సభకు ముఖ్యతిదిగా విచ్చేసిన ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో పాలకుర్తి నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయబోతున్న అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాహులగాంధీ చేతులమీదుగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే అన్నారు. అయితే ఝాన్సీరెడ్డి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా కాంగ్రెస్ అభిమానులు తొర్రుర్ పట్టణం మొత్తంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అధికార బలంతో కొంతమంది అధికారులు మునిసిపాలిటీ కార్మికుల చేత ఝాన్సీరెడ్డి ఫ్లెక్సీలను తొలగించడం సిగ్గుచేటన్నారు. అధికార పార్టీ ఫ్లెక్సీలను ఉంచి కాంగ్రెస్ ఫ్లెక్సీలు తీసివేశారు. ఇది నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈసారి మాత్రం మనం మన అక్క హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని గెలిపించాలి, ఝాన్సీరెడ్డి రాజకీయాల్లో లేకపోయిన వారి కుటుంబం ప్రజాసేవ కొరకు పాటుపడ్డారని, ఒక్కసారి ఆలోచించండి రాజకీయ పదవులు లేకున్నా ప్రజాసేవ చేశారు, ప్రజల కోసం పాటు పడ్డారంటే అదే అధికారంలో ఉంటే ప్రజలకు మరిన్ని సేవలు చేకూరుతాయని, మనం అర్థం చేసుకోవాలని, హనుమండ్ల ఝాన్సీరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

పోడు సాగుదారులకు హక్కు పట్టాలు పంపిణీ



నవపతెలంగాణ-గార్ల

పోడు సాగుదారులకు హక్కు పట్టాలు అందిస్తామని వాగ్దానం చేసిన సిఎం కేసీఆర్ పోడు సాగుదారులకు హక్కు పట్టాలు పంపిణీ చేసి వారి కండ్లలో ఆనందాన్ని నిలిపారని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ అన్నారు. మండలంలోని కోట్యానాయక్‌తండా, శేరిపురం గ్రామాలలో పోడు సాగుదారులకు ప్రభుత్వం అధ్వర్యంలో పంపిణీ చేసిన పట్టాల పాస్‌బుక్ లను గురువారం లబ్ది దారులకు అందజేసినారు. ఈసందర్భంగా ఎంపీపీ మూడ్ శివాజీచౌహాన్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పోడు భూములనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న పేద ఆదివాసీలు, గిరిజనులకు ఎన్నో ఏండ్లు గా హక్కు పత్రాలు లేకపోవడంతో భూములపై అజమాయిషీ లేకుండా పోయిందని కాని స్వ రాష్ట్ర పాలనలో సాగుదారులకు హక్కు పత్రాలు ఇచ్చి వారికి ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేసిన హక్కు పట్టా భూములకు రైతులకు ప్రభుత్వం నుండి అందిస్తున్న రైతు బంధు, రైతు భీమా, రుణాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో అయా పంచాయతీల సర్పంచ్‌లు బి.శ్రీను, డి.సక్రు, ఎంపీటీసిలు ఎం.సుగుణాదేవి, బి.నాగరాజు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతీలాల్, బాలాజీతండా ఆర్.శంకర్, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, ఎంపీడీవో రవీందర్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు బి.మురళి, వి.వెంకటేశ్వర్లు, మీగడ శ్రీను, లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

పెరిక కుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

జిల్లా పెరిక సంఘ కుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సానుకూలత వ్యక్తపరిచారని జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో జిల్లా సంఘానికి పెరిక కుల ఆత్మగౌరవ భవనం కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని, రూ.50 లక్షలు నిర్మాణానికి కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామన్నారు. జిల్లా కమిటీ, గ్రామసభ్యుల ఆధ్వర్యంలో జిల్లా సంఘం తరఫున స్థానిక శాసన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని కలవడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మీభవనానికి సరిపడా స్థలాన్ని జిల్లా కేంద్రంలో కేటాయించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించి పూలబొకే అందించామన్నారు. జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ, వారి కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆశయాల సాధనలో కుల సంఘాలను ప్రోత్సహించడంలో భాగంగా వెంటనే రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కేంద్రంలో కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారు బోడకుంటి మల్లయ్య, గౌరవాధ్యక్షులు పేరం రాము, రాష్ట్ర నాయకులు మాడిశెట్టి కష్ణమూర్తి కార్యనిర్వహణ కార్యదర్శి సందేల బాల సిద్దులు, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, ఉపాధ్యక్షులు ఈర్ల శివ రాములు, ప్రధాన కార్యదర్శి దొంగరి మహేందర్, ఆర్థిక కార్యదర్శి సుంకరి దిలీప్, మంచాల వెంకటయ్య ముత్తినేని ఉపేందర్, గుండ నాగరాజు, బోడకుంటి తుకారం, చింతం వెంకన్న, యాకయ్య, మనీ, శేఖర్, పరశురాములు, మంచాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సుభద్ర రీ పోస్టుమార్టం ప్రాంతాన్ని సందర్శించిన సీపీఎం జిల్లా ప్రతినిధి బృందం



నవతెలంగాణ-బచ్చన్నపేట

గంగరబోయిన సుభద్రను పూడ్చిపెట్టిన తల్లి వ్యవసాయ భూమి వద్ద ఘోరిని తవ్వి రీపోస్టుమార్టం చేసిన సందర్భంగా సుభద్ర తల్లి చంద్రమ్మను సోదరుడు సిద్ధయ్యను అలాగే తోబుట్టువులను ఓదార్చి మీ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు, దోషులకు శిక్ష పడేంత వరకు గతంలో జనగామ జిల్లా హాస్పిటల్ డాక్టర్లు చేసిన పోస్టుమార్టంలో జరిగిన తప్పులు బయటకు వచ్చేంతవరకు సీపీఎం జనగామ జిల్లా కమిటీ మీకుటుంబానికి అన్ని విధాలుగా తోడ్పాటు ఉంటుందని, న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి సీపీఎం పార్టీ అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. వారి వెంట సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా నాయకులు బూడిద అంజమ్మ, ఎండి. గౌసియా కొలిపాక వెంకటలక్ష్మి, పల్లెర్ల లలిత, చీర రజిత, కొండ వరలక్ష్మి పొన్నాల ఉమా బాలమణి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, జిల్లా నాయకులు కనకచారి, గణపురం మహేందర్ వంగ సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధర్మబిక్షం సీపీఎం బచ్చన్నపేట మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలకేంద్రంలోని వాసవీ టెండర్స్ ఎరువుల షాపును కలెక్టర్

సి హెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈవర్షాకాలంలో రైతులకు సరిపడా విత్తనాలు, యూరియా ఉన్నాయా లేవా అని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను, ఫర్టిలైజర్స్, వ్యాపారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా షాపులోని ఎరువుల స్టాకు వివరాలను రిజిష్టర్లు తనిఖీ చేశారు. రికార్డులో ఉన్న ప్రకారం గోడౌన్‌లలో ఉన్నాయా లేవా అని స్వయంగా తనిఖీ చేశారు. వ్యాపారులు పిఒఎస్ మిషన్ ద్వారామాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు. జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులు అందరూ ప్రతి రోజు వారి వారి పరిధిలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి సరిపడా ఎరువులు ఉన్నాయా అని చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీజన్‌కు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అనం తరం శ్రీఅనంతరామ బాయిల్డ్ రైస్ మిల్లును తనిఖీ చేసి ఖరీఫ్ 2022-23, రబీ 2022-23కి సంబంధించి దిగుమతి అయిన ధాన్యం వివరాలను పరిశీలించారు. వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 10వ తేదీ నుండి జిల్లాలోని అన్ని (రేషన్ షాపుల) ద్వారా ప్రజా పంపిణీ బియ్యం పంపిణీ చేయబడుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారిని ఎం.రోజా రాణి, డీఎం సివిల్ సప్లై, తహసిల్దార్ డీటీ పౌరసరఫరాల శాఖ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్లలో అంబాల క్రాంతి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బీఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి గురువారం వారిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కిష్టగుడెం గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకులు ప్రశాంత్ సోదరుడు గణేష్ అనారోగ్య సమస్య తో ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించారు. చిటుర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు వాతల పరుశురాములు తండ్రి బాల నర్సయ్య ఇటీవల మరణించగా వారి స్వగృహంలో పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేలు ఆర్థిక సహా యం అందజేశారు. నెలపోగులలో ఎర్ర మల్లేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి స్వగృహంలో కుటుంబాన్ని పరామర్శించి తనప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.5000 ఆర్థిక సహాయం అందజేసారు. వారితోపాటుగా ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, స్థానిక నేతలు ఉన్నారు.

నీట్‌లో సత్తా చాటిన వందేమాతరం ఫౌండేషన్ విద్యార్థిని శృతి

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన వందేమాతరం ఫౌండేషన్ నందు, చదివిన విద్యార్థి శృతి, నీట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించడంతో ఫౌండేషన్ నిర్వాహకుడు రవీందర్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్‌లో సత్తా చాటిన శృతిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన చేరిపల్లి శృతి నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిందన్నారు. ఈ కార్యక్రమంలో నితిన్‌భవన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు గురి చేస్తున్న 'రియల్ ఎస్టేట్' వ్యాపారి

పోచన్నపేట గ్రామ బాధిత రైతుల ఆవేదన



నవతెలంగాణ-బచ్చన్నపేట

తమ తండ్రి స్థిరాస్తి భూమిని కాపాడుకోవడానికి అవసరమైతే తమ ప్రాణాలను కోల్పోతాం కాని తమ భూమిని వదులుకోమని మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన బాధిత రైతు నర్ర వెంకట్ రెడ్డి, నర్ర సంతోష్ రెడ్డి, నర్ర అరుణలు ఆరోపించారు. మండలంలోని పోచన్నపేట శివారులో గల భూమి సర్వే నెంబర్ 584- బిలో 8ఎకరాల మామిడి తోట సాగుచేసి జీవనం సాగిస్తున్నాను. ఇట్టి భూమి మాకు తెలియకుండా మాచెల్లెలు అయిన పొతుగంటి అరుంధతి ఏలాంటి ఆధారాలు లేకున్నా 4 ఎకరాల వరకు పట్టా చేసుకొని రియాల్ వ్యాపారులకు అమ్ముకున్నది. అట్టి భూమిని కొనుగోలు చేసిన రియల్ వ్యాపారికి మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మమ్మల్ని బెదిరింపులకు గురిచేస్తు మామడి తోటకు నష్టం చేస్తూ ఖనీలు వేస్తున్నారు. రియల్ వ్యాపారి ఆక్రమణపై కోర్టులో వేసిన ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న కాని తమని బెదిరిస్తుంటే వారితో వాధించ లేక ఆత్మహత్యలే శరన్యమని పురుగుల మందు పట్టుకొని ఆత్మహత్య చేసుకుంటామని, 100 డయల్‌కు ఫోన్ చేసి వివరించగా అక్కడ ఎస్ఐ వచ్చి వారిని అపడం జరిగిందన్నారు.

ఎస్ఐ వెళ్లిపోయిన తరువాత మమ్మల్ని మళ్ళీ బెదిరింపులకు గురి చేసి ఖనీలు వేశారని ఆరోపించారు. మేము ప్రాణంగా పెంచుకున్న మామిడి చెట్లు ధ్వంసం చేస్తూ మా భూమిని అక్రమంగా ఆక్రమించాలని చూస్తున్న రియల్ వ్యాపా రులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. లేకుంటే కుటుంబసమేతంగా ఆత్మహత్య చేసుకోవడం జరగనుందని ఆవేదనతో తమ గోడు వెలిబుచ్చారు. అనంతరం అక్రమంగా ఖనీలు వేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు .

సమస్యల పరిష్కారానికి యూనియన్ కృషి

రైల్వే కార్మికులకు అండగా ఎర్రజెండా



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మద్దూర్ యూనియన్ నిరంతర పోరాటం చేస్తుందని సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి రవీందర్ అన్నారు. కేసముద్రం నుండి డోర్నకల్ వరకు గురువారం శ్రామిక మార్చి నిర్వహించారు. ఈసందర్భంగా కేసముద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ రైల్వే కార్మికులకు శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు కోసం అవిశ్రాంత ఉద్యమం సాగిస్తున్నామని చెప్పారు. రైల్వే కార్మికుల డ్రెస్ అలవెన్స్‌ల మాదిరిగానే వివిధ రకాల సేఫ్టీ వస్తువులు కొనుక్కునేలా నేరుగా కార్మికుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని కోరారు .కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను రైల్వే అధికారులకు ఇక హక్కుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా స్ఫూర్తితో పోరాడుతున్న మద్దూర్ యూనియన్‌కు కార్మికులు మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మద్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ కార్యదర్శి ఆవుల యుగంధర్, డోర్నకల్ కార్యదర్శి అంజయ్య, చైర్మన్ ముకుందం , డిజిల్ షెడ్ అసిస్టెంట్స్ కార్యదర్శి జానీ, బాబురావు, సుధాకర్, భాస్కర్, రమేష్, సురేష్, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా బిక్కునాయక్ ఎన్నిక



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని పగిడిపల్లి గ్రామం బాబోజీతండాకు చెందిన గుగులోత్ బిక్కు నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షునిగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేం ద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిక్కు నాయక్ మాట్లాడారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వుల పత్రాన్ని జారీ చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించే బాధ్యతలు అప్పగించారని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అందరి సమన్వయంతో మరింత కృషి చేస్తానన్నారు. నాఎన్నికకు సహకరించిన డోర్నకల్ నియోజకవర్గ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి


చైర్మన్ డాక్టర్ పాల్వాయ్ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని, నాలాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలోని 36వ వార్డులో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిలు పర్యటించి మాట్లాడారు. వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించి రోడ్డుపై చెత్త, హ్యాండ్ పికింగ్‌ను పరిశీలించి రోడ్లపై చెత్త లేకుండా నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. రైల్వే గేటు రోడ్డులో అపరిశుభ్ర ప్రాంతంలో సమోసాలు తయారు చేసే వారిని వేరే చోటికి మార్చుకోవాలని, అలాగే రోడ్డుపై చేపలు విక్రయించకూడదని వారికి సూచించారు. వారివెంట స్థానిక కౌన్సిలర్ బి.నీరజ, డీఈ ఉపేందర్, ఏఈ సురేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, జవాన్ శ్రీనులు ఉన్నారు.

జాతీయ శతాధిక కవి సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జనగామ

శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన హైద రాబాద్‌లో శ్రీశ్రీ కళావేదిక హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ శతాధిక కవి సమ్మేళనం కార్యక్రమ పోస్టంను గురువారం ఆవిష్కరించారు. ఈఆవిష్కరణ కార్యక్రమంలో కళావేదిక రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, కవులు కళాకారుల ఐక్యవేదిక జి.కృష్ణ, కవి హృదయం సాహిత్యవేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అయి లా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, తెలంగాణ గౌడ రచయితల సం ఘం గడ్డం మనోజ్ కుమార్, శ్రీశ్రీ కళావేదిక యువజన విభాగం చిలుమోజు సాయికిరణ్, కవిచాపల మహేందర్, రచయిత్రి డాక్టర్ వరూధిని పాల్గొన్నారు.

భర్త మృతికి కారణమైన ఘటనలో.. భార్యతో సహా ప్రియుడు అరెస్టు రిమాండ్

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఘాతుకం

నవతెలంగాణ-గార్ల

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను ప్రియుడి డైరెక్షన్‌లో విషప్రయోగం చేసి భర్త మృతికి కారణమయిన భార్య, ప్రియుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన గురువారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ అరుణ్ కుమార్ ట్రాక్టరు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ట్రాక్టరు పనికి వెళ్లిన అరుణ్ కుమార్ నీళ్ళ బాటిల్‌లో ఉన్న నీరు త్రాగి చికిత్స పొందుతూ మరణించాడని తన కోడలు విషప్రయోగం చేసిందని అఖిలపై అనుమానం ఉందని అరుణ్ కుమార్ తల్లి జి.పుట్నా స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేయగా అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గార్ల-బయ్యారం సిఐ బాలాజీ కేసును పూర్తి స్థాయిలో విచారణ చేపట్టగా సంచలన విషయం బయటకు వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన నూనావత్ వంశీ అనే 27 ఏళ్ల యువకుడితో అఖిల గత 5 సంవత్సరాలుగా అక్రమ సంబంధం పెట్టుకుందని, అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త ను చంపి పెళ్ళి చేసుకుని జీవనం సాగిద్దామని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే అఖిల ప్రియుడు వంశీ గత మూడు నెలల క్రితమే గడ్డి మందును కూల్ డ్రింక్స్ బాటిల్‌లో నింపి ప్రియురాలు అఖిలకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇదే అదునుగా భావించిన మృతుడు భార్య అఖిల ఈనెల 11వ తేదీన భర్త అరుణ్ కుమార్ తాగే బీరు సీసాలో గడ్డి మందును కలపగా పురుగుల మందు కలిపిన బీరు త్రాగిన అరుణ్ కుమార్ అస్వస్థతకు గురి కాగా వైద్యం నిమిత్తం హైదరాబాదులోని గాంధీ హాస్పిటల కు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 28 తేదీన అరుణ్ కుమార్ మృతి చెందినట్లు తెలిపారు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను అడ్డు తొలగించు కోవడానికే ఈఘాతుకానికి పాల్పడినట్లు ఇరువురు నేరాన్ని అంగీకరించడంతో మృతుడు భార్య అఖిల, ప్రియుడు వంశీలను అదుపులోకి తీసుకుని పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేసి మానుకోట జిల్లా కోర్టు కు రిమాండ్ చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ



నవతెలంగాణ-ఐనవోలు

గ్రేటర్ వరంగల్ 43 డివిజన్ మామునూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఉస్మాన్, ఐనవోలు మండలం కక్కిరాలపల్లికి చెందిన దండుఅజయ్ తండ్రి కుమారస్వామి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరూరి విశాల్ పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, సోషల్ మీడియా మండ లం ఇంచార్జ్ గూబ అరుణ్‌కుమార్, అబ్బాస్ అలీ, మరుపట్ల నరేష్, సర్పంచ్ కంజర్ల రమేష్, ఎంపీటీసీ తాటికాయల రమేష్, ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్, గుబ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ, రాంపేట, తరాలపల్లి గ్రామాలలో 1కోటి 55లక్షల 83వేల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, సైడ్డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం కడిపికొండలో రూ.50లక్షలతో నిర్మించిన స్మశాన వాటికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ కృష్ణ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొర్ల పంపిణీకి లబ్ధిదారులను ఎంపిక చేయాలి

జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లింగయ్య



నవతెలంగాణ-ఐనవోలు

జిల్లాలోని సింగారం, హసన్‌పర్తి, దేశాయిపేట, పగిడిపల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం గొర్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపిక చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం హైదరాబాదులోని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.రామచంద్రని తన కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి రవీం దర్ కలిసి హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. 2018పార్లమెంట్ ఎన్నికలకోడ్ వచ్చిందనే పేరుతో నాలుగు గ్రామాలను గొర్ల కాపరులను లబ్ధిదారులగా ఎంపిక చేయలేదు. ఎన్నికలు అయిపోయి సుమారు ఐదేళ్లవుతున్న నేటికీ ఆ గ్రామాలను ఎంపిక చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని లింగయ్య అన్నారు. అనేకసార్లు పశుసంవర్ధక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల ఎంపిక అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ పంపిన నేటికీ అనుమతి రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యంనికి నిదర్శనం అని లింగయ్య అన్నారు. వెంటనే నాలుగు గ్రామాల్లో గొర్లపంపిణీ కోసం లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎంపిక చేయుటకు అనుమతి ఇస్తామన్నారు.

బీసీలను అణిచి వేయాలని చూస్తే ఊరుకోం



నవతెలంగాణ-ఆత్మకూర్

బీసిలను పరకాల ఎంఎల్ఏ చల్లా ధర్మారెడ్డి అడుగడుగున అణిచివేయాలని చూస్తున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోబోమని రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీసుకొండ ఎంపిపి భీమగాని సౌజన్య చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఒక బిసి మహిళపై కావాలనే అధికార పార్టీ ఎంఎల్ఏ చల్లా ధర్మారెడ్డి అవిశ్వాసం పెట్టించాడని అది ఎమ్మెల్యే కు ఎంత వరకు సమంజనం అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరుల అవినీతి, అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని బీసిలపై విషం చిమ్ముతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి రాబోయే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్ , ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీ ప్, మాజీ సొసైటీ డైరెక్టర్ పెరుమాండ్ల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ

భారత్ ని ప్రపంచ వేదికల మీద విశ్వగురువు గా నిలిపి, 9 ఏళ్ల పాటు దేశానికి సుస్థిర ప్రభుత్వం సమర్థ, ప్రధానిగా దేశ ప్రజల మన్ననలను పొందుతున్నటువంటి నరేంద్ర మోడీ మొదటి సారిగా వరంగల్ గడ్డమీద కి వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేయిచున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా హాజరవ్వాలని కోరారు. బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు తొత్తుల్లా తెలంగాణ పోలీస్ యంత్రాంగం పనిచేస్తున్నదని, ఇలాంటి చీకటి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

జనం మదిలో ప్రణయన్న పేరు పదిలం

ఘనంగా ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ నినాదమే నిషేధమైన రోజుల్లో నిండు అసెంబ్లీ సాక్షిగా జై తెలంగాణ అని నినదించిన తెలంగాణవాది దాస్యం ప్రణయ్‌భాస్కర్ పేరు జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60 డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. ప్రణయ్ భాస్కర్‌జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని గురువారం దాస్యం అభినవ్ భాస్కర్, ప్రణయ్ భాస్కర్ సతీమణి సబిత భాస్కర్‌లు ముందుగా సుబేదారిలోని ప్రణయ్ చౌక్, ప్రణయ్ పార్క్ (చమన్) వద్ద ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుబేదారి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి పలువురికి సర్టిఫికెట్లను అందించారు. కుటుంబ సభ్యులతో కలిసి అభినవ్ భాస్కర్ అందించారు. రక్తదాన శిబిరంలో రక్తంఇస్తున్న యువతను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రణయన్న యాదిలో జ్ఞాపకాల గుర్తుగా సమస్యల పరిష్కార వేదికగా హంటర్‌రోడ్ శాయంపేటలో దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ కార్యాలయాన్ని కార్పొరేటర్ మామిండ్ల రాజు గారితో కలిసి అభినవ్ భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్‌భాస్కర్ సతీమణి సబిత భాస్కర్, కుమార్తె అపూర్వ భాస్కర్, పలువురు కుటుంబ సభ్యులు, ప్రణయ్ భాస్కర్ ఆప్తులు, పార్టీ కుటుంబ సభ్యులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నెల 7 తేదీన వరంగల్ ఓసిటి గ్రౌండ్లో నిర్వహించే ఆబిర్భవ సభకు మాదిగలు అందరూ ఏకమై విజయవంతం చేయాలన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి ప్రతి మాదిగ బిడ్డ ఈ సభకు తరలిరావలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ ఎమ్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ ఎంఆర్పిఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ట రాజశేఖర్ ఎమ్మార్పీఎస్ నర్సంపేట నియోజక వర్గం కో ఇంచార్జి తడుగుల విజయ్ కుమార్ స్వామి ఎమ్మార్పీఎస్ నర్సంపేట నాయకులు బోయిని జాంబవ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్బదాసు దిలిప్ మాదిగ, సుంకరి చిరంజీవి మాదిగ, మాతంగి బాబు మాదిగ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

వరంగల్ జెడ్పీ డిప్యూటీ సీఈవో సాహితిమిత్ర



నవతెలంగాణ-ఖానాపురం

వార్షిక తనిఖీలో భాగంగా వరంగల్ జిల్లా ఉపముఖ్య కార్యనిర్వహణ అధికారి సాహితి మిత్ర గురువారం మండల ప్రజా పరిషత్ ఖానాపూర్ కార్యాలయ రికార్డులు పరిశీలించారు. పరిశీలనలో భాగంగా జనరల్, కేంద్ర ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ఆదాయ వ్యయాల రిజిస్టర్లను,కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక సంఘం నిధుల ప్రగతి నివేదికను పరిశీలించారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరి తగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని రికార్డులు పూర్తిస్థాయిలో అప్డేట్ చేసి ఉండడాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఓడిఎఫ్ గ్రామం పరిశీలన

మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బుధరావుపేట గ్రామాన్ని ఒడిఎఫ్ ప్లస్ గా ఎంపిక చేశారు. ఓడిఎఫ్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా గురువారం బుధరావుపేట గ్రామాన్ని ప్రత్యేక అధికారి సాహితీమిత్ర పరిశీలించారు. పరిశీలనలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరించుట, మ్యాజిక్ సోప్ పిట్స్, వ్యక్తిగత మరుగుదొడ్లు, డంపింగ్ యార్డ్‌లను పరిశీలించారు. కేంద్ర బృందాలు ఓడిఎస్‌ప్లస్ గ్రామాలను తనిఖీ నిర్వహిస్తున్నందున స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి, ఎంపీఓ పసరగొండ రవి, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, బుధరావుపేట కార్యదర్శి దోమల రజిత, సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్, ఆఫీస్ సబార్డినేట్స్ సుజాత, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ మంజూరు పట్ల పార్టీ నేతల హర్షం

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేటకు వైద్య విద్యా కళాశాల మంజూరు కావడం పట్ల సర్వత్ర హర్షం వెలువెత్తింది. గురువారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పలురంగాలకు చెందిన ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐఎంఏ వైద్యులు, వివిధ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, కులసంఘాలు ప్రతినిధులు హాజరయ్యారు. ఐ ఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రాజారామ్, సీనియర్ వైద్యులు డాక్టర్ ఏ.మోహన్ రావు, డాక్టర్ ఎం.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, డాక్టర్ మత్యుంజయుడు, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపాల్ తదితరులు పాల్గొనగా విద్యాధిపతులు కంది గోపాల్ రెడ్డి, డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, గోగుల ప్రతాప్‌రెడ్డి, వీరమల్ల మాధవ రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్, బాల్నె సర్వేశం, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల పవన్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఎదుట విద్యార్థులు హర్షం వెలిబుచ్చారు.

రామవరంలో పాలాభిషేకం..

నర్సంపేటకు వైద్య కళాశాల మంజూరు కావడంపై హర్షం వెలిబుచ్చుతూ సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు కొడారి రవి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు,ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామాధ్యక్షులు విజేందర్, వార్డు సభ్యులు కిషన్ సుమలత , గ్రామ ప్రజలు రజాక్ కుమార్ స్వామి, లింగయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేసిన ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, నాగరాజుపల్లి, మామిండ్లవీరయ్యపల్లి, మేడపల్లి సర్పంచులు గోనె శ్రీదేవి, అమరేందర్, తిరుపతి. నర్సంపేట నియోజకవర్గం లో మెడికల్ కాలేజీని మంజూరు చేసే విధంగా



కృషిచేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, పిఎసిఎస్ డైరెక్టర్ మురళీధర్, క్లస్టర్ ఇన్చార్జులు శ్రీనివాస్ గౌడ్, శివాజీ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : నర్సంపేట నియోజకవర్గానికి వైద్య కళాశాల మంజూరు పై గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరియు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, తూటి శ్రీను, బుర్రి తిరుపతి, చైర్మన్ మురహరి రవి, రామిరెడ్డి, కంది కృష్ణచైతన్య రెడ్డి, గఫార్, కందకట్ల సాంబయ్య, రాసమల్ల సతీష్, మహేందర్ రెడ్డి, గట్ల రాంబాబు, మూడు రమేష్, నర్మేట సాంబయ్య, సాదు నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్ కార్యాలయం ముందు పేదల నిరసన



నవతెలంగాణ-నెక్కొండ

గత పది రోజులుగా నెక్కొండలోని ప్రభుత్వ భూమిని రక్షించాలని సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ప్రభుత్వ భూమిపై ఉండగా చిల్లర మోకాలు ధ్వంసం చేశాయి. ఇట్టి విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూమి 436 32 సర్వే చేయించి హద్దులు గుర్తించ డిమాండ్ చేయగా. రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో ఉదయం 9 గంటలకు తాసిల్దార్ కార్యాలయం ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్ పేదల మెమోరాండం స్వీకరించి రెండు రోజుల్లో సర్వే చేయించి హద్దులు గుర్తిస్తాంమనడంతో ఆందోళనలను ముగించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి వెంకన్న, ఎల్లమ్మ, పద్మ, సీత,మమత, వనమాల, సుమలత, కవిత, విజయ, రామ చందర్, పోచయ్య, వెంకన్న, లింగన్న, జమాల్, రమేష్, ఐలయ్య, బాలు, ఐలయ్య మనోజ్, అరుణ్ పాల్గొన్నారు.

ప్రధాని మోడీ విజయ సంకల్ప సభను అడ్డుకుంటాం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఎల్ హెచ్ పి ఎస్ నంగారే భేరిజిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు భానోత్ సునీల్ నాయక్ మాట్లాడుతూ ఎస్టీల రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం 7.5 శాతం నుంచి 14శాతం పెంచాలని అదేవిధంగా రిజర్వేషన్ ను 9 షెడ్యూల్ లో చేర్చాలని తెలం గాణ ప్రభుత్వం ఇచ్చిన 10శాతం రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నాము ఏజెన్సీ ప్రాంతంలో అమలవుతున్న జీవో నెంబర్ 3 తక్షణమే రద్దుచేసి అక్కడ ఉంటున్న ఏజెన్సీ వాళ్లకు 100 శాతం రిజర్వేషన్ కల్పిం చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ములుగులో భూమి సర్వేచేసి ఐదేళ్లు కావస్తున్నా ఇంకా కేంద్రప్రభుత్వం గిరిజన యూనివర్సిటీని ఎం దుకు కల్పించడం లేదని తక్షణమే గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నా రు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం జూలై 8న భారత ప్రధానమంత్రి విజయ సంకల్ప సభను ఎల్‌పిహెచ్ఎస్ అడ్డుకుంటుందని డిమాండ్ చేసినారు ఈ కార్యక మంలో భానోత్ వసంత్‌నాయక్ భానోత్ ప్రవీణ్ నాయక్ ఆజ్మీరా ఫుల్ సింగ్ నాయక్ మూడు రమేష్ నాయక్ శీను నాయక్ రాజు నాయక్ జవహర్ నాయక్ వెంకన్న నాయక్ శ్రవణ్ నాయక్ గణేష్ నాయక్, వినాయక్ పాల్గొన్నారు.

మహనీయుడు బాబు జగ్జీవన్‌రావుకు ఘన నివాళులు





నవతెలంగాణ-రాయపర్తి

సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, భారత్ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో అధికారులు నాయకులు మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, జెడ్పిటిసి రంగు కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, సర్పంచ్ గారె నర్సయ్య, దళితరత్న అవార్డు గ్రహీత ఐత యాకయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత ఐత మల్లేష్, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మైలారం సర్పంచ్ లేతకుల సుమతి యాదవరెడ్డి, మాదిగ జేఏసీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, విఆర్ఎల సంఘం అధ్యక్షుడు చిలుముల్ల వెంకన్న, గడ్డం కుమార్, కందికట్ల యాకన్న, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు ఐత సంపత్, ప్రధాన కార్యదర్శి ఐత మల్లేష్, జేరిపోతుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : పట్టణం బాబుజి నగర్ లోని జాంబవ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో భారతదేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని జాంబవ సంఘం అధ్యక్షుడు ఇమ్మడి రవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం గౌరవ సలహాదారుడు నార్లగిరి రమేష్ హాజరై బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త 40ఏళ్ల పాటు భారత పార్లమెంట్లో పలు మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత తొలి ఉప ప్రధానిగా వ్యవహరించాడనీ, మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా వ్యవహరించి అధికకాలం క్యాబినెట్ మంత్రిగా పనిచేసి ఆయన రికార్డు సష్టించాడన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఇమ్మడి బాబు, ఉపాధ్యక్షులు సిరిపాక కుమార్, వీరస్వామి, కోశాధికారి రామచందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్, పురుషోత్తం,యల్లేష్,శ్రీనాథ్, నవీన్, శీను, ప్రదీప్, కరుణ్ సిద్ధు,మధు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను గురువారం దేశాయిపేటలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకుడు మహ్మద్ ఆయుబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ దామెర సర్వేష్ తో కలిసి మహ్మద్ అయూబ్ పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నురవి, జన్ను ఆదాం, గొల్లన రవి, తజమ్ముల్, దినేష్, జన్ను వేణు, వరుణ్, వసిస్ట్, సాబీర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : బాబు జగ్జీజీవన్‌రామ్ గొప్ప రాజనీతిజ్ఞుడు అని ఎమ్మార్పీఎస్ టియస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేశ్ ఖన్నా అన్నారు. గురు వారం బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ టియస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ మంచి పాలన అధ్యక్షులు గొప్ప సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని దేశానికి దళిత సామాజికానికి ఆయన చేసిన సేవలు ఎంతో గొప్ప వాని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి రాష్ట్ర నాయకులు సిలువేరు సుధాకర్ జన్ను సంజీవ గంగార సుమన్ పోగుల రాకేష్ మంద రాజశేఖర్ కొడవటి తిరుపతి పుట్ట నవీన్ తీగల సుదన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-నెక్కొండ

రామన్న కుంట గ్రామానికి చెందిన బిజెపి బిఆర్ఎస్ నాయకులు 20 కుటుంబాలు దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి దొంతి మాధవరెడ్డి కండువాకప్పి కాంగ్రెస్ పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం అమీన్ పేట టేకులకుంట తండ రామన్నకుంట తండ,గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఇందిరమ్మ ప్రభుత్వంలో గిరిజనులకు పోడు భూముల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల కట్టుకోవడానికి రూ.5 లక్షల సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కీ అశోక్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కు చెందిన జన్ను షామిలి ఇల్లు ఇటీవల గాలివానకు కూలిపోగ బాధిత కుటుంబ సభ్యులను ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. రాష్ట్రంలో రెండు మూడు లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చామనీ చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇండ్లు కూలిపోతుంటే కనబడటం లేదాన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేద ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీరజాలి, 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్, సీనియర్ నాయకులు విద్యాసాగర్, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, చందు, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం : విశాల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

పేద విద్యార్థుల చదువు విషయంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ సోషల్ మీడియా వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఆరూరి విశాల్ హామీ ఇచ్చారు. కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కు చెందిన పేద విద్యార్థులకు గురువారం హంటర్ రోడ్డు లోని సోషల్ మీడియా కార్యాలయంలో ఆరూరి విశాల్ బుక్స్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత వాహన సదుపాయం కల్పించిన విజ్ఞాన భారతి హైస్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. తమ ఫౌండేషన్ ద్వారా రాబోయే రోజుల్లో జిల్లాలోని పేద విద్యార్థులకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి, ముస్కు రోజా, శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ సంజీవ్ నాయక్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు అటవీహక్కు పత్రాల పంపిణీ



నవతెలంగాణ-నల్లబెల్లి

పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు అటవీహక్కు పత్రాలను గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని మూడు చెక్కలపల్లి, గోవిందాపురం, కొండాపురం గ్రామాలలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అటవీ హక్కు పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. హక్కు పత్రాలు పొందిన రైతులు అడవినినరికిన, అడవి భూములను వ్యవసాయం కోసం వినియోగించకూడదని వినియోగిస్తే వారి హక్కు పత్రాలను నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఫుల్ సింగ్, వెంకట్ రెడ్డి, తిరుపతమ్మ, ఎంపీటీసీలు, జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, పిఎసిఎస్ డైరెక్టర్ మురళీధర్ రావు, ఎఫ్ ఆర్ వో రమేష్, ఎమ్మార్వో దూలం మంజుల, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఇతర ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్చార్జిలు, పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం, నోటు బుక్‌ల పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, నోట్‌బుక్ లను గురువారం సర్పంచ్ తప్పట రమేష్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ మోహనరావు, ఎస్ఎంసీ చైర్మన్‌తాళ్లపెల్లిస్వామి, ఉపాధ్యాయులు సురేష్, రమణయ్య, ఇంద్రకరుణాకర్ రెడ్డి,కుమారస్వామి, పరమేశ్వర్,జయశ్రీ, రాజ సులోచనలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేటకు చెందిన చకిలం స్వరాజ్యం మృతిచెందగా గురువారం ఆమె కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజ కవ ర్గ ఇన్చార్జ్ చందుప ట్ల కీర్తిరెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, నాయకులు రామకృష్ణ, సంజీవరావు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులందరికీ కీ.శే కప్పల ఐలయ్య జ్ఞాపకార్థం వారి భార్య సుశీల ఐడి కార్డులు, టై బెల్టులను ఉచితంగా గురువారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమములో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ స్వరూప, సిఆర్పి శోభనరెడ్డి, ఉపాధ్యాయులు స్వామి, ఉమారాణి, సునీత, జయశ్రీ, రాజ్యాలక్ష్మి, సంధ్యారాణి, రమాదేవి, భారతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హోమియో మెడిసిన్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో ఉన్న జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హోమియో మెడిసిన్ కిట్లను గూడూరు హోమియో వైద్యాధికారి అర్.రజిత, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి రజిత మాట్లాడుతూ విద్యార్థులకు హోమియో మెడిసిన్ వల్ల ప్రయోజనాల గురించి వివరించారు. పాఠశాలలోని 9, 10వ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు కిట్లను పంపిణ చేసినట్లు తెలిపారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం ఎంపికలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్స్ హకీంపేట్, కరీం నగర్, ఆదిలాబాద్ నందు 2023-24 విద్యా సంవత్సరం కోసం ప్రవే శాల కొరకు కేసముద్రం,ఇనుగుర్తి మండలాల స్థాయిలో ఎంపిక పోటీలు ఈనెల 10 న కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతాయని మం డల విద్యాధికారిణి దబ్బగట్ల శ్రీదేవి తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశాల కోసం (01-09-2014 నుండి 31-08-2015 మధ్య జన్మించి 2022-23 సంవత్సరంలో 3వతరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి)5వ తరగతిలో ప్రవేశాల కోసం (01-09-2013 నుండి 31-08-2014 మధ్య జన్మించి 2022-23 సంవత్సరంలో 4 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి). పైన తెలిపిన అర్హతలు ఉన్న బాలబాలికలు ఆసక్తిగలవారు స్టడీ, పుట్టినతేది ధృవీకరణ పత్రంతో హాజరుకావాలని ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు పంపడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు గుడెల్లి నాగయ్య, కొమ్ము రాజేందర్, గోపు శ్రీనివాస్, కొప్పుల శంకర్, పి.రామయ్య, జి.బిక్షపతి, సి.హెచ్.ఐలయ్య, బి.జ్యోతి, ఏల్పుగొండ మధుకర్, మహ్మద్ నజీరుద్దీన్, లలిత, ఉపేంద్ర ను సంప్రదించాలని కోరారు.

గ్రామ పంచాయతీ కార్మికుల దీక్షలు ప్రారంభం



నవతెలంగాణ-గార్ల-డోర్నకల్

తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెను స్థానిక ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో గురువారం ప్రారంభించి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఆది, శనివారాలలో సెలవు దినాలు ప్రకటించాలని, అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6నుండి ప్రారంభమైన సమ్మె సమస్యలు పరిష్కారించేంతవరకు కొనసాగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు సంఘం మండల అధ్యక్షుడు గాడిపల్లి వెంకటదాస్, నాయకులు, కార్మికులు రజిని కాంత్, ముధాకార్, నాగేశ్వరరావు, సుజాత, సంధ్య రాణి, వీరన్న, చిట్టి బాబు, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని చీటూరు గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఎక్స్ జడ్పీటీసీ గంగసాని రంజితరెడ్డి 10,000రూపాయలు ఆర్థిక సహాయం గురువారం అందచేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు అంత గాళ్ల రాంచంధర్ ఉప్పాల మధు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అయిల రమేష్ , మాజీ సర్పంచ్ ఎర్రయాదయ్య, రైతు కోఆర్డినేటర్ ఎర్ర అయిలయ్య, చిలుపురం కుమారస్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, నాకీర్త ఎల్లయ్య, నోముల సోమయ్యయరవ శ్రీనివాసురెడ్డి, మల్కాపురం రవి, ఎర్ర పరుశురాములు, గొంగల్ల శ్రీనివాస్, రాయికంటి మల్లారెడ్డి, చిలుపురం సిద్దులు, ఎండీ.అబ్బాస్, సోషల్ మీడియా గడ్డం కర్ణాకర్ పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో అడ్మిషన్ల ఎంపిక

నవతెలంగాణ-కొత్తగూడ

ఈ నెల 8న మండల కేంద్రంలోని క్రీడా పాఠశాలలో కొత్తగూడ గంగారం మండలాల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ల ఎంపిక ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎంఈఓ శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ తరగతి, నాలుగో తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు స్టడీ, పుట్టినరోజు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని పేర్కొన్నారు. ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సెలక్షన్‌లలో మండల పరిధిలోని పిడి, పీఈటీలు పాల్గొని ఉత్తమ క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపాలని సూచించారు. వివరాలకు ఎంఎస్ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, పిడి యాప విజయ లలిత 7893474548, పిఈ టి మేడ ప్రవీణ్ 9573237365 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సిద్దేశ్వరస్వామిని దర్శించుకున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఈనెల 8వ తేదీన వైయస్సార్ జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండలం కొడవటూర్ సిద్దేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అన్నదానకార్యక్రమాలు, విద్యార్థులకు పుస్తకాలు, వృద్దులకు రోగులకు పండ్లు పంపిణీచేయనున్నట్లు వైఎస్ఆర్‌సిపినాయకులు, బొడ్డు ప్రవీణ్, వగలబోయిన శ్రీకాంత్‌గౌడ్, మూసిపెట్ల నరేష్‌బాబులు తెలిపారు.

బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం మాజీ శాసనసభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్థానిక క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకుల జిల్లాల సిద్ధారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, లీగల్ సెల్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు, మండలనాయకులు లింగాల నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త సమతవాదిగా ఎన్నో కేంద్రమంత్రి పదవులను అలంకరించుకుని తన పాలనదక్షితతో దేశానికి విశేష సేవలు అందించిన పేద ప్రజల ఆశాజ్యోతి భారత మాజీ ఉప్పప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని అయన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో పిట్టల సతీష్, బండారి శ్రీని వాస్, తాటి కనక స్వామి, దాసరి క్రాంతి, హర్షద్ రెహమాన్, కొమ్మూరి యువసేన మండల అధ్యక్షులు బక్క ప్రవర్ధన్, మండల వైస్ ప్రెసిడెంట్ గాజుల రాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ..నిరుపేద కుటుంబంలో పుట్టినా, దళిత, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. జగ్జీజీవన్ రామ్ కులం కోసం కాకుండా దేశం కోసం జీవితాన్ని అంకితం చేశారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, కనుకుంట్ల వెంకన్న, బంధు వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, అంగోత్ సీతారామ్, గ్రామ రైతు కోఆర్డినేటర్లు మల్లికార్జున చారి, పాకనాటి గోపాల్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ సుంకరి అంజయ్య కుందూరు కుమారస్వామి, కుందూరు వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, మైలపాక వెంకటసోములు తదితరులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్యం పద్ధతి పాటించాలి

ఏఈఓ రామకష్ణ

నవతెలంగాణ-నర్సింహులపేట



మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో వెదజల్లే పద్ధతిలో వరి సాగు మరియు డ్రం సీడర్ సహాయంతో వరి సాగు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అని.ఏఈఓ రామకష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పొలం తయారీ వెద పద్ధతిలో వరి సాగు చేసేటప్పుడు నేలను కలియదున్నాలి. నాలుగు మూలలు సమానంగా ఉండేటట్లు పెద్ద పెద్ద మట్టి గడ్డలు లేకుండా చూసుకోవాలి. పొలాన్ని చిన్నచిన్న మడులుగా విభజించుకుంటూ చదును చేయడం వలన నీరు పెట్టడానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. మట్టి పేరుకున్న తరువాత బురద పదునులో ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలువలు చేయాలి. వీటి ద్వారా ఎక్కువగా ఉన్న నీరు బయటకు పోవడానికి సులువుగా ఉంటుంది.

విత్తనం ఇలా వేసుకోవాలి

విత్తనం ఒకరోజు నానబెట్టిన తరువాత పొలంలో వెదజల్లుకోవాలి. ఎత్తుపల్లాలు ఉంటే నీరు నిలిచినచోట విత్తనం మొలకెత్తదు. అనంతరం 20 రోజుల వరకు నాలుగురోజులకోసారి నీరు పెట్టుకోవాలి. పొలం అంతటా విత్తనాలు మొలకెత్తిన అనంతరం మామూలుగా ఎప్పటి మాదిరిగా నీళ్ల పెట్టుకోవాలి. ఈ పద్ధతిలో విత్తనం ఒకదానితో ఒకటి కలువకుండా దూరంగా పడటంతో మొక్క పిలకలు ఎక్కువగా వస్తాయి. వేర్లు బలంగా పెరుగుతాయి. చీడపీడల బాధ తక్కువగా ఉంటుంది. పిలకలు బలంగా ఉండటంతో గాలివానలను తట్టుకుని నిలుస్తుంది.

డ్రమ్ సీడర్ పద్ధతి

డ్రమ్ సీడర్ ద్వారా విత్తనాలు విత్తినప్పుడు విత్తనాలు 12 గంటలు నానబెట్టి 24 గంటలు మండెకట్టిన గింజలను డ్రమ్ సీడర్లో వేసి విత్తుకోవాలి. డ్రమ్ సీడర్ కు 4 డ్రమ్ములు ఉంటాయి. ప్రతి డ్రమ్ములో 25 సెంటీమీటర్ల దూరంలో రెండు చివర్ల వరసకు 18 రంధ్రాలు ఉంటాయి. గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగినప్పుడు 8 వరసలలో వరస వరసకు మధ్య 20 సెంటీమీటర్ల దూరంలో గింజలు పడతాయి.

కలుపు యాజమాన్యం

వెదజల్లు పద్ధతిలో కలుపు యాజమాన్యం కీలకం. ఆరుతడి పద్ధతిలో నీటితడులు పెట్టడం మూలంగా కలుపు ఎక్కువగా పెరుగుతుంది. కలుపును నివారించడానికి విత్తనం వేసుకున్న మూడురోజుల్లో కలుపు మందును చల్లుకోవాలి. అనంతరం 25 రోజులకు మరొక్కసారి కలుపుమందు చల్లుకోవాలి. దీంతో కలుపు మొలకెత్తదు. కలుపుమందులు వేసుకోవడంతో కూలీల అవసరం రాదు. అయితే కలుపు నివారణ కోసం స్థానిక వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన మందులనే ఉపయోగించాలి. మార్కెట్లో వెదజల్లే పద్ధతిలో కలుపు నివారణను అరికట్టే కలుపుమందులు విరివిగా అందుబాటులో ఉన్నాయి. వెదజల్లే పద్ధతిలో ఏడు నుండి పది రోజులు ముందుగా కోతకు వస్తుంది. నాట్లు వేసే పని ఉండదు కాబట్టి ఎకరాకు రూ.2500 నుండి రూ.3000 పెట్టుబడి ఆదా అవుతుంది.

నారుమడి పద్ధతిలో ఎకరాకు 25-30 కేజీల విత్తనం అవసరం ఉంటుంది. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుంది. నారు మడికి రూ. రెండువేలకు పైగా ఖర్చవుతుంది. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 12-15 కిలోల విత్తనం మాత్రమే అవసరమ వుతుంది. నాట్లకు, కలుపుతీతకు కూలీల ఖర్చు అసలే ఉండదు. వెదజల్లే పద్ధతిలో ప్రత్యేకంగా నారు పెంచే అవసరం ఉండదు కాబట్టి మామూలు సాధారణ సాగుకన్నా పంట త్వరగా కోతకు వస్తుంది. ఇది యాసంగిలో ఏప్రిల్, మే నెలలో వచ్చే వడగండ్లు, చెడగొట్టు గాలివానల నుండి పంట నష్టం జరగకుండా తప్పించుకోవచ్చు. సాధారణ రకాలు నారుమడితో కలుపుకుని 130 రోజులకు కోతకు వస్తే వెదజల్లే పద్ధతిలో 110 రోజుల్లోనే పంట చేతికి వస్తుంది. సాధారణంతో పోల్చితే 15 నుంచి 20 శాతం దిగుబడి పెరుగుతుంది. ముఖ్యంగా ఎకరానికి 8 నుంచి 10 వేల రూపాయల పెట్టుబడి ఖర్చులు మిగులుతాయి. రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు. బొబ్బ పద్మ. మధు. నూక సురేష్. కష్టారెడ్డి. వెంకన్న. తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినయోగం చేసుకోవాలి

జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-నరసింహులపేట



భవన నిర్మాణ, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సిఎస్సి హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. నరసింహుల పేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్సి) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన నిర్మాణ రంగం కార్మికులకు మరిపెడ మండల కేంద్రంలోని సీతారాం పురం ప్రభుత్వ పాఠశాలలో మూడు రోజుల పాటు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు. కార్మిక సంక్షేమ శాఖ జారీ చేసిన లేబర్ కార్డు ఉన్నవారు పరీక్షలు చేయించుకునేందుకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల రజిత రాంరెడ్డి, సిఐటియుభవన నిర్మాణ కార్మిక మండల సంఘం అధ్యక్షులు ఉస్మాన్, యాదగిరి ఉపేందర్, కార్మికులు పాల్గొన్నారు.

జిపి కార్మికుల సమ్మె

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



ఇనుగుర్తి మండల లో గ్రామ పంచాయతీ ల సిబ్బంది రాష్ట్ర కార్మిక అను బంధ సంఘాల పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్టు ఇనుగుర్తి మండల అధ్యక్షులు బోల్లా రాములు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలపై మాట్లాడుతూ భావోద్వేగానికి గుర్రాయ్యారు. చాలి చాలని జీతం.అది కూడా ఐదు,ఆరు నెలలు పెండింగ్ లో పెట్టడం జరుగుతుంది , ప్రభుత్వాలు మారినా మాకు ఇప్పటివకు ఈ. పి .ఎఫ్ ,కానీ ఈ .యెస్ .ఐ కానీ లేదు , ఉద్యోగ భద్రత లేదు. వెంటనే జీఓ నెంబర్ 60 ప్రకారం 19500 రూపా యలు వేతనం పెంచాలి,జీవో నెంబర్ 15 ను సవరించి మల్టిపర్పస్ విధనాన్ని తొలగించాలి.అని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లా రాములు ,ఉపాధ్యక్షులు గుజ్జునూరి యాకమ్మ, బూర యాకలక్ష్మి ,పుర్రం బిక్షం,సుగుణమ్మ,దేవేంద్ర,వీరయ్య ,పార్వతమ్మ,లాలూ తండా పంచాయితీ వంకుడొతు శ్రీను,చిన్య తండా గ్రామపంచాయతీ దేవేందర్,అయ్యగారిపల్లి పంచాయితీ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన..
సంకల్ప రథయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-బయ్యారం

టీఎస్‌సీపీఎస్‌ఈయూ. తల పెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు సంబంధించిన పోస్టర్ ను గురువారం మండల శాఖ అధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ..సీపీఎస్ రద్దు కోసం రాష్ట్ర శాఖ అధ్వర్యంలో తల పెట్టిన పాత పెన్షన్ సంకల్ప యాత్ర జూలై 16 నుండి ప్రారంభం కాబోతుందని, మహబూబాబాద్ జిల్లాలో జూలై 20న వస్తుందని సిపిఎస్ రద్దు కోసం తల పెట్టిన ఈ రథయాత్రలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పేర్కొన్నారు. అలాగే సంఘ బలోపేతం కోసం సిపిఎస్ పై పోరాటం కోసం టి.ఎస్.సిపిఎస్‌ఈయూ సంఘ సభ్యత్వం అవసరమవుతుందని మిత్రులందరికీ సభ్యత్వం తీసుకొని సంఘ బలోపేతానికి సహాయ పడగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్‌ఇయు నాయకులు గుగులోత్ రవీందర్ నాయక్, పీఆర్టీయు అధ్యక్షులు మోహన్, వీరన్న, బాలు, రమేష్ కౌసల్య, అరుణ దేవి, తావు, వెంకన్న సార్, వెంకట్నారాయణ, రాంనాయక్, చంద్రమోహన్, సుధాకర్, లక్ష్మి నారాయణ, కస్నా, కష్ణ, కరణ్ సింగ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

కారోబార్, బిల్ కలెక్టర్లను
సహాయ కార్యదర్శులుగా నియమించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని 26 గ్రామాలకు చెందిన గ్రామపంచాయతి సిబ్బంది బచ్చన్నపేట మండల కేందంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదురుట ధర్నా నిర్వహించారు.గ్రామ పంచాయతీ సిబ్బందినందరిని పర్మినెంట్, పంచాయతీ కార్మికులకు జీఓ నెం, 60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికులు జెఎసి జిల్లా కమిటీ సభ్యులు కొమురవెల్లీ శ్రీనివాస్, రమేష్,దేవయ్య,కిష్టయ్య, దయాకర్, అంజనేయులు,మల్లేషం, నరేష్,నర్సయ్య,రాజు,బాస్కర్,నవనీత, ఎల్లమ్మ,పోచమ్మ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కొత్త రుణాలు అందించాలి

నవతెలంగాణ-జనగామ

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త రైతులకు పంట ఋణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ బ్యాంకర్లు కొత్త రుణాలు అందించి రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర సురేష్‌నాయక్ తేజావత్ గణేష్‌నాయక్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మారేడు వినోద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్‌కుమార్, రైతు సంఘం నాయకులు, కోయల్ కార్ సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రుణాలకు1015 దరఖాస్తులు

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించడంతో లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా జూన్ 20వ తేదీ నాటికి 1015 దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో వి. అశోక్ కుమార్ తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీ వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి జూలై 15వ తేదీ లోపు లబ్ధిదారుల జాబితా తయారు చేస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో వాస్తవముగా ఎవరు ఏ కులానికి చెంది న వారు ఆ కులవత్తి చేస్తున్న వారికే ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉందని వారన్నారు. కులవత్తుల వారి ఆర్థిక జీవన ప్రమాణం పెంచుట కొరకే ప్రభుత్వము ఈ నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎన్నిక చేసిన లబ్ధిదారులకు జూలై 15 నుంచి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. ఒకేసారి లబ్ధిదారులందరికీ ఆర్థిక సాయం చేయడం కుదరదు కాబట్టి ఆ తరువాత వరుసగా ప్రతి నెల 15వ తారీకు న మిగిలిన వారందరికీ వరుస క్రమంలో ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల సహకారం అందిస్తామన్నారు.

మండల స్థాయిస్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశం కొరకు ఎంపికలు : ఎంఈవో రాము

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలనుసారం హైదరాబాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్ యందు 2023 - 2024 సంవత్సరానికి గాను 01.09.2014 నుండి 31.08.2015 మధ్య జన్మించిన బాల బాలికలకు నాలుగవ తరగతి యందు, 01.09.2013 నుండి 31.08.2014 మధ్య జన్మించిన బాలబాలికలకు ఐదవ తరగతి యందు ప్రవేశం కొరకు ఎంపికలు నిర్వహించబడు ఉందని మండల ఇన్చార్జి విద్యాధికారి గుగులోతు రాము గురువారం తెలిపారు. కావున మండల పరిధిలోని బాలబాలికలకు జూలై 8 తేదీ శనివారం రోజున ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూర్ నందు ఎంపిక పోటీలు నిర్వహించడము జరుగుతుందని తెలిపారు. ఎంపికలో భాగంగా ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 ఇన్‌టూ 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ అను మొదలగు తొమ్మిది రకముల పరీక్షలు నిర్వహించబడుతుందని ఇందులో అర్హత సాధించిన బాలబాలికలను ఎంపిక చేసి జిల్లాస్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగుతుందని తెలిపారు ఈ. కావున మండలస్థాయి ఎంపికలకు హాజరగు బాలబాలికలు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రము తప్పనిసరిగా తీసుక రావాలని ఆయన తెలిపారు.

వైద్య రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



నవతెలంగాణ-గార్ల

స్థానిక సిహెచ్ హాస్పిటల్ లో వైద్య అధికారిగా విధులు నిర్వహిస్తున్న వైద్య అధికారి రాజ్‌కుమార్‌కు ఇటీవల ప్రభుత్వం వైద్య రత్న అవార్డు పురస్కారం లభించగా ముల్కనూరు ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్, గార్ల, కామేపల్లి మండలానికి చెందిన గిరిజన సంఘాల నాయకులు గురువారం శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసి వెంకట్ లాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో పేద విద్యార్థులకు ప్రభుత్వ వైద్యాన్ని అందించడానికి తన వంతు కృషి చేస్తున్న డాక్టర్ రాజ్ కుమార్‌జాదవ్ కు అతి తక్కువ కాలంలోనే వైద్యరత్న అవార్డు లభించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ వైద్యాన్ని మరింతగా ప్రజలకు అందించి ప్రభుత్వం నుండి మరిన్ని అవార్డు లు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈసన్మాన కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సెక్రటరీ ఎసుమల్ల రాజశేఖర్, ఎల్‌హెచ్ పిఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ అశోక్, నాయకులు సుశీల బాయ్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

విద్యార్థుల పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము



నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థుల్లో ప్రాథమిక సామర్థ్యాలైన పఠన సామర్థ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు. మండలంలోని మునిగళావీడు ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. తరగతిగదుల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న పఠన కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు చేస్తున్న తీరుపై ఉపాధ్యాయులతో సమీక్షించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పఠన కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుపరచాలని సూచించారు. ఈకార్య క్రమంలో మునిగలవీడు కాంప్లెక్స్ హెచ్ఎం గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జోనోసిస్ డే ఉత్సవాలు



నవతెలంగాణ-జనగామ

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతో పాటు మండల పశు వైద్య కేంద్రాల్లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు.ఈ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జూలై 6న లూయిస్ పాస్టర్ అను శాస్త్రవేత్త మొదటిసారిగా రేబిస్ వ్యాక్సిన్ కనుగొన్న సందర్భంగా అతని సేవలకు గుర్తింపుగా జూనోసిస్ డే ను జరుపుకుంటారు. ఈ సంద ర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సి పల్ చైర్ పర్సన్ జనగామ పోకల జమున మాట్లాడుతూ జూనోటిక్ డిసీస్ అనగా జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు అని తెలియజేస్తూ వీటి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచి ంచారు. ఈకార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి, డాక్టర్ మనోహర్, మున్సి పల్ కమిషనర్ జనగామ జె .రజితలు మాట్లా డుతూ పెంపుడు జంతు వుల ద్వారా సంక్రమించే అత్యంత ప్రమాదకరమైన రేబి స్ వ్యాధి గురించి వివరిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సతీష్, మండల పశువైద్యాధికారి నర్మెట్ట డాక్టర్ నేహా, పశువైద్య సిబ్బంది ఎండి హఫీజ్ , శైలజ, శ్రీమతి సరస్వతి, మంజుల, సహాయక సిబ్బంది పాల్గొని జూనోసిస్ డే సందర్భంగా నిర్వహించిన శిబిరంలో 76 పెం పుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రానికి చెందిన గట్టగళ్ళ రాజు(42) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మతిచెందాడు. అయితే మృతుడు రాజుకు ముగ్గురు కుమార్తెలు కాగా రాజు మరణించిన విషయాన్ని తెలుసుకొని చలించిన పదవతరగతి మిత్రులు రూ.20వేలు రాజు కుటుంబ సభ్యులకు గురువారం అందజేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో గుండు సుధాకర్, నల్ల మధు, జె బలరాం,రెడ్డిరాజుల రమేశ్(సర్పంచ్), ఆలకుంట్ల వెంకన్న, సిహెచ్.రమేశ్, యామ ఆంజనేయులు, ఎలుక సుచరిత రెడ్డి, మహ్మద్ యాకూబ్‌పాష, రంగు యాదగిరి, బస్వ యాకయ్య,బిళ్ళ సోమిరెడ్డి, కారుపోతుల సారంగపాణి,అంబటి యాకయ్య, వరికెల రతన్‌జీ, మహ్మద్ యాకూబ్, మ హ్మద్ అబ్దుల్‌నభి, శీల లక్ష్మణ్, వంగాల యాకయ్య, రుద్రోజుచారి, ఉప్పుల విజయ్, చంద్రకళ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపురం గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త దశారం చంద్రమౌళి అనారోగ్యంతో మరణించారు. అతని కుటుంబానికి గ్రామంలోని బీఆర్ఎస్ కార్య కర్తలు, ఎంపీటీసీ దూడల కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కలిసి 10000 రూపాయలు, 50 కేజీల బియ్యం అందించారు.

జీపీ సిబ్బంది సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బంది , అండ్ కారోబార్ల , బిల్ కలెక్టర్ మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మరిపెడ మండల గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి అలవాల యాదగిరి అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణంలో నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించారు. అనంతరం అలవాల యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని వారు గత అనేక ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీకారోబార్ల,సిబ్బంది మండల ఉపాధ్యక్షులు గుగులోతు నరేష్, గంగుల మహేష్, నాయకులు ఎ వేణుగోపాల చారి, ఆర్ వెంకన్న, జి నగేష్, ఎం యాకయ్య, ఏ నర్సయ్య, వెంకన్న, నరేష్ , యాకూబ్ , మల్లయ్య వెంకటనారాయణ,తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ ఆయా మృతి

నవతెలంగాణ- తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని గంగారం గ్రామం పంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ 1 లో ఆయాగా విధులు నిర్వహిస్తున్న కొండూరు వీరమ్మ(52) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. కాగా వీరమ్మ భర్త కొండూరు మల్సూరు రెండు నెలల క్రితమే మృతిచెందాడు. రెండు నెలల వ్యవధిలోనే భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడంతో కుటుంబంలోనే కాకుండా గ్రామంలో, పరిసర గ్రామాల్లో కూడా విషాదఛాయలనుకున్నాయి.

సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఆటో యూనియన్ సభ్యులు కాళేశ్వరం పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. కాళేశ్వరం మండల పోరాట సమితి సభ్యులు లేతకరి రాజబాబు,హైదర్,ఆటో యూనియన్ సభ్యులు మాక్సుద్,బర్ధీ ముత్తెష్,మొెండి,నగునూరి శేఖర్, పెద్దపులి రాజు, డబ్బేడా రాకేష్, నవీన్, హకిన్, కైసర్, తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న 'రైస్' మాఫీయా ?

సిండికేట్‌గా మారి విచ్చలవిడిగా వ్యాపారం... చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ -కాటారం

బియ్యం వ్యాపారులు బరితెగిస్తున్నారు. సిండికేట్‌గా మరి విచ్చలవిడిగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. జయశంకర్ -భూపాలపల్లి జిల్లా మండల కేంద్రంలో పనిచేస్తున్న ఓ పాత్రికేయుడు, పోలిస్‌శాఖలోని ఓ అధికారి అండదండతో పీడీఎస్ వ్యాపారం మూడు పువ్వులు.. ఆరుకాయలుగా సాగుతోంది. ఆ పాత్రికేయుడు. ఆ అధికారి చెప్పిందే వేదంగా దందా సాఫీగా సాగుతోంది. కొత్తగా ఎవరైనా వ్యాపారంలోకి దిగితే వారి పని అంతే... అదును చూసి సివిల్ సప్లై, రెవెన్యూ అధికారుల చేత దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. దాడులు చేసినా పట్టించుకోకపోవడంతో సఫారీ గ్యాంగ్‌తో దాడి చేపించే పరిస్థితి నెలకొంది. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన ఓ దాడి ఈ దందాకు అద్దం పడుతోంది. కాటారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పీడీఎస్ రైస్ దందా జోరుగా సాగుతోంది. ఈ విషయం సంబంధిత శాఖ అధికారులకు చెప్పినా పట్టించుకునే వారే కరువయ్యారు. మండల కేంద్రంలో కొంత మంది రంగంలోకి దిగి సిండికేట్‌గా మారారు. జిల్లాస్థాయి అధికారుల దష్టికి వెళ్లకుండా సదరు ఇద్దరు రంగాన్ని నడిపిస్తూ పైచేయి సాధిస్తున్నారు. రూ.12వేలకు కొనుగోలు చేసి కాటారం నుంచి మహాదేవపూర్ మీదుగా ప్రత్యేక వాహనాలతో మహారాష్ట్రకు తరలించి రూ.21 వేల చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కాగా వారి ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల క్రితం కాటారం మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తిపై ఏకంగా సుఫారీ గ్యాంగ్ దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. దాడికి గురైన వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ పాత్రికేయుడి అండ చూసే పోలీస్ అధికారులు వెనుకడుగు వేస్తున్నట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కొద్ది రోజుల క్రిందట బియ్యం అక్రమ రవాణాపై



ప్రశ్నించిన ఓ మాజీ జెడ్పీటీసిని కూడా బెదిరింపులకు గురిచేసినట్లు తెలిసింది.

అక్రమ రవాణాకు అడ్డేది ?

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని గొప్పలు చెబుతున్న సంబంధిత పోలీస్, సివిల్ సప్లై అధికారుల తీరు చూస్తుంటే మండల కేంద్రంలో అక్రమ రవాణాకు అడ్డేది అనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుంచి కొంత మంది. పోలీస్, సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసినా తమకేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తారనేది బహిరంగ రహస్యం. అలాగే, పీడీఎస్ రైస్ దందాకు కాటారం మండల కేంద్రమే కేంద్ర బిందువుగా ఉంది. మండల కేంద్రం మీదుగానే జిల్లా పరిధిలోని వివిధ రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో గతంలో కూడా సంబంధిత శాఖల అధికారులు తీసుకున్న చర్యలు శూన్యంగా మారాయి. ఇదిలా ఉంటే, అటు పోలీస్, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులకు నెలవారిగా మామూళ్ల ముట్టచెబుతున్నామని, అలాంటప్పుడు మా వాహనాలు ఆపే ధైర్యం ఇంకెవరికి ఉందనే విషయాన్ని కూడా సిండికేట్‌గా మారిన వ్యాపారులు బహిరంగంగానే చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చొరవ చూపి బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహొత్సవం

పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పెద్దంపేట గ్రామంలో గ్రామస్థులంతా కలిసి శ్రీ భూలక్ష్మి-శ్రీ లక్ష్మి సహిత భువనేశ్వరా(బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మెన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొని ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్‌నాయకత్వంలో ఆలయాల పునర్‌ప్రతిష్ట వైభవంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వమే స్వయంగా అన్ని పండుగలను నిర్వహించడం దేశంలో మరెక్కడా లేదని అన్నారు. గ్రామ ప్రజలంతా సంతోషంగా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్సం సత్య-సాగర్, మాజీ ఎంపీటీసీ కిష్టయ్య,ఉప సర్పంచ్ జాడి బుచ్చయ్య, సాగర్, సురేష్, నరేందర్, భాస్కర్, మనోహర్, దుర్గం సురేష్, చిన్నయ్య, వెంకటేశ్వర్లు, రాజేష్, చౌదరి, మల్లేష్, డోలి అర్జయ్య, గోగుల రాజేష్, కాటారం గ్రామ కమిటీ అధ్యక్షులు కొండా రాము, అనుమాల రమేష్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ : చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ - కాటారం

ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గుమ్మాలపల్లి గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పేద ధనిక అని తేడా లేకుండా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు డోలి అర్జయ్య, రమేష్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ముందు గ్రామపంచాయతీ కార్మికులు జాక్ ఆధ్వర్యంలో గురువారం నుండి మండల వ్యాప్తంగా కార్మికులు నిరవధిక సమ్మె బాట పట్టారు. గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక అంబెద్కర్ విగ్రహనికి పూలమాల వేసి సమ్మె శిబిరానికి ర్యాలీగా వచ్చి నిరవదిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు బుచ్చిబాబు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రము స్వచ్ఛారత్ లో ముందు ఉందని చెప్పే పాలకులు కార్మికులను పట్టించుకునే నాథుడే కరువాయ్యడని అన్నారు. కరోనా కాలంలో ప్రతి గ్రామపంచాయతీ కార్మికుడు ప్రాణలకు తెగించి సేవలు అందించారని అన్నారు. కార్మికుల ఆరోగ్యానికి రక్షణ కల్పించడంలో ప్రభుతాలు విఫలం అయ్యాయన్నారు. జీపి కార్మికుల న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేదంటే సమ్మె కొనసాగుతుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి జవ్వాజి కాంతారావు, సీనియర్ నాయకులు వంగరి పుల్లయ్య, షేక్ హుస్సేన్, సుతారి సూరయ్య, దబ్బకట్ల నారాయణ, మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించిన జీపీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు మండల కేంద్రంలో సమ్మె చేశారు. మండల అధ్యక్షులు పసియుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలన్నారు. 60 జీవోను అమలు చేసి ప్రభుత్వ బడ్జెట్ ద్వారానే వేతనాలు చెల్లించాలని అన్నారు. ఉపాధ్యక్షులు కాంతల శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి బుక్య రతన్ సింగ్ కోశాధికారి పుల్యాల రాజు మిగతా కారోబార్లు, బిల్ కలెక్టర్లు డ్రైవర్లు. ఎలక్ట్రీషియన్లు, తదితరులు పాల్గొన్నారు.



'సేవా గుణంలో ఆయనకు సాటి లేరు'

నవతెలంగాణ-టేకుమట్ల

భూపాలపల్లి నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యప రంగా ఇబ్బందులు పడితే సేవ చేయడంలో సేవాగుణంలో మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి ఎవరూ సాటిలేరని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కత్తి సంపత్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామానికి చెందిన కన్నెం యుగేందర్‌గౌడ్ ఇటీవల తాటి చెట్టు ఎక్కి దిగుతు న్న క్రమంలో ప్రమాదవశాత్తు మంటల్లో పడి 70శాతం కాలిపోయిన విషయం విధితమే. గురువారం బాధితున్ని మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి ఆర్థిక సాయం అందించడం జరిగింది. హైదరాబాదులోని గాంధీ హాస్పటల్ కు కుటుంబ సభ్యులు తీసుకెళ్లగా హాస్పిటల్ కు వెళ్లి బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజారాంకు సూచించారని సంపత్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్, గ్రామస్తులు రాంబాబు,రవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



'వెలవెలబోతున్న ఘనప సముద్రం చెరువు'

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కాలంలో నిర్మించిన, పేరు ప్రఖ్యాతలు గడించిన మండలంలోని ఘనప సముద్రం చెరువు నేడు మిషన్ భగీరథ వల్ల సరైన నీటిమట్టం లేక వెలవెలబోయి కుంటలా తలపిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వైస్ ఎంపీపీ అశోక్ అన్నారు. గురువారం గణపసముద్రం చెరువును పరిశీలించి ఆయన మాట్లాడారు. ఈ చెరువును మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చూడాలని కోరారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పేరిట డబ్బులు దండుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వాలలో నిర్మించిన నీళ్ల ట్యాంకులకు రంగులు వేసి, నాణ్యత లేని పైపుల ద్వారా నీరును అందిస్తున్నారన్నారు. గణపురం చెరువు పూర్తిగా నిండితే సుమారు రెండు మూడు సంవత్సరాలు వర్షాలు లేకపోయినా ఏటా రెండు పంటలకు నీరు సరిపోయేదన్నారు. గణపురం చెరువును మిషన్ భగీరథ పేరుతో నీటిని తరలించి ఆయకట్టు రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రావిటీ కెనాల్ ద్వారా రామప్ప చెరువు నుండి ఘనపురం చెరువులోకి నీటిని తరలి స్తున్నామని చెప్పి కేవలం బుద్ధారం మీద ఉన్న వంగపల్లి చెరువు వరకు మాత్రమే గ్రావిటీ తీసి అక్కడ నీటిని వదిలుతున్నారని అన్నారు. తద్వారా వంగపల్లి చెరువు క్రింద ఉన్న ఆయకట్టు రైతుల పంట పొలాలు మీదుగా గణపురం చెరువులోకి నీరును తరలిస్తున్నారని అన్నారు. తద్వారా ఆ రైతులు పంట నష్టపోతున్నారన్నారు. ఈ విషయమై మంత్రులు, ఎమ్మెల్యే చర్చకు రావాలని సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు రేపాక రాజేందర్, గణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోడు ప్రదీప్ ముదిరాజ్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్, గంధం ఓధాకర్ ,దుడపాక దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



ములుగు గిరిజన యూనివర్సిటీపై మోడీ స్పష్టత ఇవ్వాలి

సేవాలాల్ విద్యార్థి సేన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ములుగు గిరిజన యూనివర్సిటీపై మోడీ స్పష్టత ఇవ్వాలని, వరంగల్ జిల్లాలో మోడీ పర్యటనలో భాగంగా గిరిజన యూనివర్సిటీపై, బయ్యారం ఉక్కు కర్మాగారంపై నోరు విప్పాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ములుగు జిల్లాలో గిరిజన యూని వర్సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి, ఇప్పటివరకు తరగతులు ప్రారంభించ లేద న్నారు. గిరిజన విద్యార్థులపై కేంద్రం ప్రభుత్వం ఏ విధమైన వ్యత్యాసం చూపి స్తుందో అర్థమవుతుందన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన యూని వర్సిటీ ప్రారంభించారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. పేదలకు ఎకౌంట్‌లో రూ.15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ఓటు వేసే సమ యంలో రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్, ఇప్పుడు రూ.1100కి పెరిగిందన్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం తక్షణమే ఏర్పాటు చేయాలని , వరంగల్ మీటింగ్‌లో నోరు విప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పర్యటన సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.



ఎస్సీ వర్గీకరణపై బీజేపీ హామీ నిలబెట్టుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్

నవతెలంగాణ-చిట్యాల

ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జులై 7న చలో వరంగల్ కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో జరిగే మహాసభలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వర్గీకరణ అంశాన్ని 8న సభలో నరేంద్ర మోడీ వర్షాకాల సమావేశా ల్లోనే వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపేలా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి భద్రయ్య పర్లపల్లి రవి, బొడ్డు ప్రభాకర్ జాలిగపు సారయ్య నేరెళ్ల పోచయ్య, కర్లపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా అనిల్

నవతెలంగాణ-టేకుమట్ల



యువజన కాంగ్రెస్ టేకుమట్ల మండల టౌన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కొలుగూరి అనిల్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భం గా అనిల్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన ందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్ మండల ఉపాధ్యక్షుడు మోతే రాజమౌళి, ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్, మాజీ సర్పంచ్ రాజయ్య, కుందన పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధి శభాష్‌నగర్ గ్రామానికి చెందిన పిల్లమరి మల్లేష్ ఇటీవల మృతిచెందాడు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని గురువారం మండల నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు , మండల నాయకులు వాల యాదగిరి రావు, బత్తుల తిరుపతి , ఏడ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పంతాకని వెంకటరాజు, ఉప సర్పంచ్ తోట రాజేశ్వరరావు, నాయకులు పిల్లమారి నరేష్, మెరుగు రాజేందర్,బాలాజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరం ఏర్పాటు..

మందులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్


మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కాళేశ్వరం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రజలకు, బడిపిల్లలకు ఆరోగ్య సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన విషయాలపై అవగాహనా కల్పించారు. అనంతరం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎరవెల్లి నర్సింహారావు, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సుస్మిత, డాక్టర్ జగదీష్ హెల్త్ సూపర్ వైజర్ సమ్ము,హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, ఏఎన్ఎం హేమలత, అంగన్వాడీ వర్కర్ వెంకటలక్ష్మి ఆశా వర్కర్స్ శైలజ, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఎనక పెల్లి గ్రామపంచాయతీలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ రెడ్డి, హెల్త్ సూపర్ సూపర్వైజర్ మసకలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆవోపా రాష్ట్ర కార్యదర్శిగా గుడాల కృష్ణమూర్తి

నవతెలంగాణ-మహాదేవపూర్



తెలంగాణ రాష్ట్ర ఆవోపా రాష్ట్ర కార్యదర్శిగా గుడాల కృష్ణమూర్తిని నియమించినట్లు ఆవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్ తెలిపారు, గురువారం మహాదేవపూర్ మండలంలో ఆయన పర్యటించారు. కాళేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి నివాసంలో ఆవోపా సంఘం నాయ కులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆవోపా తెలంగాణ రాష్ట్ర తెలంగాణ కార్యదర్శిగా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన గుడాల కృష్ణమూర్తిని నియమించినట్లు తెలిపారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్వైజర్ గా సిరిపురం రాజేశ్వరరావు, మహాదేవపూర్ మండల అధ్యక్షునిగా దారం రాజబాబును నియమించినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర అవోపా అధ్యక్షుడిని గుడాల కృష్ణమూర్తితోపాటు అవోపా సంఘం నాయకులు ఘనంగా సన్మానిం చారు. అనంతరం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆవోపా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతిపిత గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు అనంతరం కాలేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆవోపా సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

నేడు గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ

ఇంచార్జి ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ -మహాముత్తారం

కాటారం మండల కేంద్రంలో ఎల్జి గార్డెన్లో నేడు మంత్రి సత్యవతి రాథోడ్ చేతులు మీదుగా గిరిజనులకు పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని మహా ముత్తారం ఇంచార్జి ఎంపీడీవో శంకర్ నాయక్ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్‌తోకలిసి మంత్రి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపడతారని అన్నారు. సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మరియు పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఉదయం 9 గంటలకు సకాలంలో హాజరు కావాలని తెలియజేశారు.

కాళేశ్వరంలో అధికారుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలో శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని గురువారం తెలంగాణ లెగిస్లేటివ్ అసెంబ్లీ కమిటీ ఆఫ్ వెల్ఫేర్ ఆఫ్ బాక్వర్డ్ క్లాసెస్ కమిటీ చైర్మెన్ అంజయ్య మల్లేశం ఎమ్మెల్సీ ఈఎన్‌సి నల్లా వెంకటేశ్వర్లు దర్శించుకు న్నారు. వారిని ముందుగా అర్చక స్వాములు మర్యాదపూర్వక స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం చేశారు. అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడీ రామిరెడ్డి వారిని సన్మానించారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల

టిఆర్ఎస్ కార్యకర్తలకు టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వివిధ కారణాలతో మరణించిన టిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ బీమా చెక్కులను తెలంగాణ రాష్ట్ర మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు ఆదేశాల మేరకు అందించిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గురువారం మండలంలోని రామచంద్రపురం, చిట్యాల గ్రామాలకు చెందిన గోల్కొండ రమేష్, గాజ రమేష్ విద్యుత్ షాక్ తో మతి చెందారు. మతులకు బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ బీమా కింద మంజూరైన నాలుగు లక్షల రూపాయల చెక్కులను మతుల భార్యలకు గాజ లావణ్య, గోల్కొండ మేఘమాల లకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు ప్రతి కార్యకర్త ప్రమాద బీమా చేయించుకోవాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్రె సాగర్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య స్థానిక సర్పంచి పూర్ణచంద్రరావు, మండల యూత్ అధ్యక్షుడు తవుటమ్ నవీన్ టిఆర్ఎస్ నాయకులు గుండా రవీందర్ పెరుమాండ్ల రవీందర్ రమణాచారి సిహెచ్ రవీందర్ ఏలేటి రాజు రెడ్డి,

విద్యార్థికి ఆర్థిక సహాయం

చిట్యాల లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని కండే సాయి లక్ష్మి తల్లి మతి చెందింది అని బీబిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు గుర్రపు తిరుపతి గౌడ్ ఎమ్మెల్యేగా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్న స్థాయికి ఎదగాలని విద్యార్థిని ఆశీర్వదించారు.

విద్యుత్ ఘాతంతో 16 పాడి గేదెలు మతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూర్ సమీపంలోని 163 జాతీయ రహదారి సమీపంలో గోదావరి వద్ద అతి సమీపంలో విద్యుత్ తీగలు తెగి పడడంతో మేతకు వెళ్లిన 16 పాడిగేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. తీగలు తెగిపడినట్లు ఎవరు గుర్తించకపోవడంతో పాడిగేదెలు బలి అయ్యాయి. విద్యుత్ తీగలు ఒదులుగా ఉన్నవి, కాసారాలు పగిలిపోయినవి, ఇతర మరమ్మతులు చేయించడంలో విద్యుశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ ప్రమాదానికి కారణమని బాధిత రైతులు వాపోతున్నారు. అయితే పశువులకు చెందిన రైతుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చే విదంగా చూడాలని బాదితులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఘనంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో గురువారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుకలను దళిత అభివద్ధి శాఖ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పోరిక సీతారాం నాయక్ హాజరై మాటాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కషి చేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. భారత ప్రజలకు లభించిన అమూల్యరత్నం అని కొనియాడారు. అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్లను అమలుపరచిన ఘనత ఈయనకే దక్కుతుందన్నారు. ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలందరూ రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్సీ డబ్ల్యుఓ లక్ష్మణ్, డివైఎస్ఓ పివి చారి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, చుంచు రవి, జన్ను రవి, మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య మాదిగ,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దొడ్డేపల్లి రఘుపతి, టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాస మల్ల సురేందర్ నాయకులు మల్క రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు అలువాల రాజ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బోడ రఘు, అనిల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన కానిస్టేబుల్ బైక్.?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలో విధి నిర్వహణలో కొయ్యూర్ పోలీస్ స్టేషన్ ఓ హెడ్ కానిస్టేబుల్ బైక్ అదుపు తప్పి పెట్రోల్ బంకు ఆవరణలో బోల్తా కొట్టి, అతనికి తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీస్ అనే అంశంపై పోలీస్ అధికారులు ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కషి చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.అయితే ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో సదరు హెడ్ కానిస్టేబుల్ అధికంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదానికి గురైనట్లుగా తెలుస్తోంది. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు సూచనలు చేస్తున్న పోలీసు శాఖ నుంచే సదరు హెడ్ కానిస్టేబుల్ మద్యం సేవించి వాహనం నడపడంపై పోలీస్ శాఖకే కలంకం తేవడం విశేషం. సదరు హెడ్ కానిస్టేబుల్ ఇటీవల ఓ దళిత మహిళపై మద్యం మత్తులో అసభ్యకరంగా ప్రవర్తించినట్లుగా ప్రజలతోపాటు సొంత శాఖ అధికారులే గుసగుసలడడం గమనార్హం.



స్థలంను రక్షిస్తూ అంబేద్కర్ భవన్ నిర్మించండి

నవతెలంగాణ-గోవిందరావుపేట

స్థలంను రక్షిస్తూ అంబేద్కర్ భవన్ నిర్మించాలని అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నరసయ్య అన్నారు. మండల కేంద్రంలో తాసిల్దార్ అల్లం రాజకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ కోటగడ్డ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా అంబేద్కర్ భవన్ ఎస్సీ కమాండ్ హాల్ కు స్థలంను అప్పటి జిల్లా కలెక్టర్ కేటాయిస్తే ఇప్పుడున్న ప్రభుత్వం గ్రామ అభివద్ధికి కేటాయించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థలాలను గ్రామ అభివృద్ధి పేరు మీద ఆక్రమించుకోవడం అంటే మళ్ళీ దళిత గిరిజనులను వెనకకు నెట్టి వేయడమే అన్నారు. కోటగడ్డ గ్రామంలో 20 సంవత్సరాల క్రితమే నుండి రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ రికార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ అని నమోదైందన్నారు. అయినప్పటికీ అంబేద్కర్ భవన్ నిర్మాణం చేయకుండా కాలయాపన చేసిన ప్రభుత్వాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు గమనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ , విగ్రహ నిర్మాణ సమితి మండల ఉపాధ్యక్షులు, మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కల్లేపల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్వాయి సాయిబాబు,అంబేద్కర్ భవన్, విగ్రహ నిర్మాణ సమితి కోటగడ్డ గ్రామ కన్వీనర్ పాల్వాయి పరశురాం, దేవదానం, ఇంద్రకంటి సతీష్, పాల్వాయి సతీష్ ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ఇబ్బందులు గురిచేస్తున్నారు

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

తాను కొనుగోలు చేసుకున్న భూమిలో దారి ఉందనంటూ కొందరూ వ్యక్తులు ఇబ్బందులు చేస్తున్నారని, గతంలో ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా, నాపైనే తిరిగి అక్రమ కేసు బ్నాయించారని భాదితులు కొత్తపల్లి గ్రామస్తులు పల్లెపాటి సోమిరెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పాంనూర్ గ్రామంలో సర్వే నంబర్లల్లో 178, 179 8ఎకరాల 32గుంటలు భూమి కొనుగోలు చేశానని, అందులో అమ్మినవారి పేరు కాకుండా సోదరుడి పేరిట ఒక ఎకరా ఉండడంతో, తమ పేరిట పట్టా పెండింగ్ లో ఉంది. కాగా 178 బీ2 లో తన కుమారుడు అఖిల్ రెడ్డి పేరిట పట్టాభూమి కలదని, గతంలో దారి ఉందని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, 2010లో నుంచి ఇబ్బందులు పెడితే ఏడీ సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేశామని, సదరు వ్యక్తులపై 2012 డిసెంబర్ లో కేసు నమోదు కూడా అయిందని పేర్కొన్నారు. ఇటీవల సాగు నిమిత్తం చదును చేసే క్రమంలో అడ్డుకుని నానా బూతులు తిడుతూ ఇబ్బందులకు గురి చేయగా, పోలీసులను ఆశ్రయించనట్లు పేర్కొన్నారు. పోలీసులు వ్యవసాయ భూమి వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తానని చెప్పి, ముందస్తుగా ఏలాంటి నోటీసు ఇవ్వకుండానే అక్రమంగా కేసు, రిమాండ్ కు పంపారని ఆవేదన వ్యక్తంచేశారు. సదరు వ్యక్తులపై భవిష్యత్తులో తనతో పాటు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని ఆరోపించారు. సీఐ రాఘవేందర్ వివరణ కోరగా రైతులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయం సాధన కోసం 8న నిరాహార దీక్ష

: మాజీ ఎంపీ సీతారాం నాయక్

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ సాధనకై ఈ నెల7,8 న తలపెట్టిన నిరాహార దీక్ష కార్యక్రమం, భారీ వర్ష సూచన కారణంగా ఈనెల 8 న ఒక రోజు దీక్ష చేయుటకు నిర్ణయించినట్లు మాజీ ఎంపీ సీతారాం నాయక్ గురువారం తెలిపారు.విద్యార్థి నాయకులు, ములుగు నియోజక వర్గ బిఆర్ఎస్ శ్రేణులు ఈ దీక్షలో పాల్గొనాలని ఆయన సూచించారు. కావున ఈనెల 8 న ఉదయం 8 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని వెల్లడించారు.ములుగు జిల్లాలోని అన్ని విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, నిరాహార దీక్ష కార్యక్రమానికి సంఘీభావం తెలపాలని అన్నారు. ఈ మేరకు ఈ రోజు అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు.





'జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి'

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ కొడెపాక యాకయ్య డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరణ, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఎదుట సమ్మె ప్రారంభించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొడెపాక యాకయ్య హాజరై సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ ఫలితం కాదాని ప్రశ్నించారు. అలాంటి పంచాయతీ కార్మికుల సమస్యలను మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల నాయకులు కొండోజు రాజు, గుర్రం లాజర్, రావుల జగన్నాథం, బండ బాలనర్సు, కొంతం చిరంజీవి, పి నరసింహులు, బోసు రాజు, కొడపాక శ్రీను, వేల్పుల స్వామి, ఎండి సలీం, చేపూరి లక్ష్మి, గుండె లక్ష్మి, భారతి పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన పూర్

పేద దళిత కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు పోరాడిన సంఘ సంస్కర్త దేశ తొలి ఉపప్రధాని డా. బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి కార్యక్రమాన్ని డివిజన్ కేంద్రంలో నిర్వహించారు. రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య గురువారం జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

బాలికల వసతిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థినిలతో వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీలుగా ఉండేందుకు బాలికల వసతులు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు దుప్పట్లు దోమతెరలు ఏర్పాటు చేయాలన్నారు. రానున్నది చలి కాలం తీవ్రతని గమనంలో ఉంచి, ముందస్తు ప్రణాళిక రూపొందించి బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని అదే విధంగా ప్రతి హాస్టల్ కి రాత్రి పూట కాపలా దారున్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హాస్టల్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఉమాదేవి, కార్యదర్శి గా రేణుక ఎన్నికైంది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి డబల్ బెడ్ రూం కేటాయిస్తాం

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



ఇండ్లు లేని నిరుపేదలు, అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూం కేటాయిస్తామని తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూం ఇండ్ల పథకం ద్వారా అందించే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ భాగంగా సర్పంచ్ డాగల ఉప్పలస్వామి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో డబల్ బెడ్ రూం పథకంలో 30ఇండ్లు మంజూరీ అయిందని, ఇందులో ఎస్సీ, ఎస్టీలకు కలిపి 15, మైనార్టీలకు 2, మిగిలిన ఇతర సామాజిక వర్గాలకు రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. మొత్తంగా 513 దరఖాస్తు చేయగా, పూర్తిగా ఇండ్లు లేని వారిగా 36మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కాగా ఇందులో భూమి, ఇల్లు ఉన్న వారిపై అభ్యంతరాలు ఎవరైనా వ్యక్తం చేస్తే, లిఖితపూర్వకంగా ఇవ్వాలని కోరారు. అసలైన వారికి ఒకవేళ రాకపోతే, గ్రామంలో 4ఎకరాల ప్రభుత్వ భూమి కలదని అందులో మొదటి ప్రాధాన్యత కల్పించి, గృహలక్ష్మీ కింద రూ. 3లక్షల సాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెంటనే గ్రామస్థులు కొందరు మాట్లాడారు. తమకు ఇండ్లు లేవని, ఉన్నవారే అధికంగా ఎంపికలో ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు కుందూరు అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇండ్లు కేటాయించారని, వారికి ఇండ్లు లేవాని ప్రశ్నించారు. గ్రామంలో అధికార పార్టీ నేతలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అసలైన లబ్ధిదారులు ఇతర సామాజిక వర్గాల్లో కూడా నిరుపేదలు అర్హులైన వారు ఉన్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అర్జున్, రవీందర్, ఎంపిటిసి రజాక్, ఉపసర్పంచ్ చందు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపేందర్‌కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కుందారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యువజన నాయకులు గోపాల్ దాస్ ఉపేందర్‌కి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఏఎంసి డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి మబ్బు కరుణాకర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, కొత్తపల్లి యూత్ అధ్యక్షులు దాసరి స్వామి, వడిచర్ల గ్రామ రాజన్న యువసేన అధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్, వడిచర్ల గ్రామ యూత్ అధ్యక్షులు గండి సుకేష్, కొత్తపల్లి గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు దాసరి రాజేష్, గ్రామ బి.ఆర్.ఎస్. నాయకులు గండి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



8న మోడీ సభను జయప్రదం చేయాలి

మాజీ మంత్రి, బీజేపీ నేత బాబు మోహన్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో భాగంగా 6 వేల కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ కు హాజరవుతున్నారని మాజీ మంత్రి, బిజెపి నేత బాబు మోహన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వడం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరో పణలు చేస్తుందని, దీనిని ఖండిస్తున్నామని అన్నారు. 6వేల కోట్లతో ప్రారంభించే పనుల్లో వరంగల్‌లో రైల్వే వ్యాగిన్ తయారీ ఫ్యాక్టరీ తో పాటు రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిం చారని తెలిపారు. నరేంద్ర మోడీ సభకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను కేటాయించదని, ఇటీవల ఖమ్మం లో జరిగిన బహిరంగ సభకు బస్సులను ఇచ్చినట్లు ఇచ్చి రద్దు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాస్కర్, జిల్లా ఇన్చార్జి పానుగంటి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బాక శేఖర్, రంగు రాములు, పాకనాటి దామోదర్ రెడ్డి, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

రఘునాథపల్లి: గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు సమ్మె చేపట్టారు. .రాజేష్ ఆధ్యక్షతన సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికుల హక్కులను సాధించేంత వరకు సమ్మె కొనసాగుతుందని వారు అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల నాయకులు రాపోలు రాముర్తి బిక్షపతి కర్రె రవి మోహన్ బాబు ఆయెద్యా రాజు,పరమేష్ శంకర్ శెకర్ యాదగిరి లక్ష్మి మమత బాగ్యలక్ష్మి రాదిక మండలం నుండి వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు



మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

పాలకుర్తి నియోజకవర్గం బాధ్యురాలు ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రమాదవశాత్తు మృతి చెందిన కాంగ్రెస్ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం బాధ్యులు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.మండలంలోని సిరిసన్నగూడెం గ్రామానికి చెందినకాలకోటి సంపత్ ఆగస్టు 2022లో ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి క్రిందపడి మృతి చెందాడు. గురువారం కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో కలిసి ఝాన్సీ రెడ్డి మృతుడి భార్య రచితకు రెండు లక్షల కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఇన్సూరెన్స్ భరోసాగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లి పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్,యూత్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, గాయాల రవి తదితర పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ సాగు పట్ల అవగాహన కల్పించాలి : ఐటిడిఏ పిఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

రైతులకు ఆయిల్ పామ్ పై అవగాహన కల్పించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో పీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ పోడు భూముల రైతులకు రైతు బంధు వచ్చే విధంగా వారి కాతాలు అప్‌డేట్ చేయాలని, వారి నుంచి కావాల్సిన ధవీకరణ పత్రాలను సేకరించాలన్నారు. ములుగు జిల్లాలో మొత్తం 6814 మంది రైతులకు పోడు పట్టాలు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 6442 మంది బ్యాంక్ ఖాతాలను పోర్టల్‌లో అప్‌డేట్ చేయడం జరిగిందని అన్నారు. మిగతావి కూడా నేటి వరకు పూర్తి చేయాలన్నారు. ఆయిల్‌పామ్ సాగు జిల్లాలో 4300 ఎకరాల లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఈ సంవత్సరం కనీసం 2వేల ఎకరాలను సాగులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన మండలాల వారీగా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, ఏడీఏ శ్రీధర్, ములుగు ఏడీఏ శ్రీపాల్, ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది నిరసన

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

గ్రామ పంచాయతీల్లో ఎన్నో సంవత్సరాలుగా ఊడిగం చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘం మండల అధ్యక్షుడు ఇర్సవడ్ల రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఉమారాణికి ఏటూరునాగారం మండలంలోని 12 గ్రామ పంచాయతీల సిబ్బంది అందరు కలిసి స్టేట్ కమిటీ నిర్ణయం ప్రకారం తమ డిమాండ్స్ పరిష్కారించాలని సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సర్వే వెంకన్న గారు, వెంకటేశ్వర్లు, రమేష్, లక్ష్మీనారాయణ, మిన్హాజ్, శంకర్, నాగేశ్వరావు, సమ్మక్క, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె బాటపట్టిన పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-వాజేడు

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి వీరికి పీయఫ్ ,ఇయస్ఐ, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ లతో రాష్ట్ర వ్యాప్త సమ్మె లో పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల (జెఏసి) ఆధ్వర్యంలో వాజేడు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యలయం ముందు సమ్మె చేపట్టారు. కార్మిక సంఘాల నాయకులు కంబాలపల్లి కొండయ్య, పూనెం ప్రసాద్ సమ్మెను ప్రారంభించారు. సమ్మెకు స్థానిక సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సిపిఎం పార్టీ నాయకులు దబ్బకట్ల లక్ష్మయ్యకాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ లు మద్దత్తు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తొర్రెమ్ శ్రీనివాస్, పొదిల్లా చుట్టిబాబు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లకు స్పాట్ కౌన్సిలింగ్

ఆర్‌సిఓ రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

గురుకులం ఇంటర్మీడియేట్ అడ్మిషన్ల కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి గాను మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాలోని ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలో గిరిజన విద్యార్థులు ప్రవేశం పొందేందుకు ఈనెల 8న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు ములుగు జిల్లా ఏటూరునాగారం స్పోర్ట్స్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు టెన్త్ మెమో, టీసీ, స్టడీ సర్టిఫికెట్, కులం, ఆదార్, ఆదాయం, నివాసం, నాలుగు ఫొటోలలతో హాజరు కావాలని ఆమె కావాలన్నారు. ఎవరైతే అన్ని సర్టిఫికెట్లు ఉన్న విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు లభిస్తోందన్నారు. ఖాళీగా ఉన్న బీసీ, ఎస్సీ స్పోర్ట్స్ కోటలో ఆ విద్యార్థులకు అడ్మిషన్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

నవతెలంగాణ-ఏటూరు నాగారంఐటిడిఏ

మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో వారం రోజులపాటు జరిగిన ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సర్వే రిపోర్టును ప్రజలకు వివరించేందుకు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు.గ్రామ సభలను గ్రామ పంచాయతీల వద్ద నిర్వహించి వెల్లడించారన్నారు. కరోనా సమయం లోరెండు సంవత్సరాల పాటు ఎలాంటి సోషల్ ఆడిట్ జరగలేదు. ఈ మేరకు జూలై 1 నుంచి 6 వరకు సర్వేలు చేపట్టారు. వంద రోజుల పనులు, ఇతర ఈజీఎస్ నిధుల కింద చేపట్టిన పనుల్లో లోపాలు, అవినీతి అక్రమాలకు గుర్తించడానికి ఈ సోషల్ ఆడిట్‌ను నిర్వహించారు. నేడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించిన రెండేళ్ల పాటు జరిగిన అభివద్ధి నిధుల జమ, ఖర్చులు,



దుర్వినియోగం విషయాలను వెల్లడించనున్నారు.

ఏఐసీసీ చైర్మన్‌ను కలిసిన సతీష్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

ఏఐసీసీ ఫ్రెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొప్పుల రాజును గురువారం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలుపుల సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ స్థితిగతులు, నియోజక వర్గంలో పార్టీ పరిస్థితులపై వివరించినట్లు

మొదలైన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె







నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అంబేద్కర్ సెంటర్లో మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ ఆధ్వర్యంలో కార్మికుల సమ్మె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగసంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య పాల్గొని జరుగుతున్న సమ్మె ఉద్దేశించి గ్రామ పంచాయతీ కార్మికులకు కనీసం పిఆర్సి ప్రకారం రూ.19 వేలు వేతనంగా చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15600లు ఎలక్ట్రిషన్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19500లు ఇవ్వాలని, కారోబార్, బిల్‌కలెక్టర్‌ను సహ కారదర్శిగా నియమించాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరిని యధావిధిగా కొనసాగించాలని, విధి నిర్వహణ ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల పరిహాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఈధునూరి సాయిలు ప్రధాన కార్యదర్శి చెలుకలపల్లి వీరస్వామి కోశాధికారి బర్ల రాజు, సీనియర్ కరోబార్ శ్రీనివాస్, పాషా, రవి, శివరాజు, రాధాకృష్ణ వెంకటేశ్వర్లు కష్ణ రవి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నదనన్నారు. బిల్ కలెక్టర్, కారోబార్ వ్యవస్థను నిర్వీర్యం చేసి మల్టీపర్పస్ వర్కర్ పేరిట గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను దోచుకుంటూ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించుకుంటుందనీ విమర్శించారు. ఈ దీక్షలకు సీఐటీయు నాయకులు గడ్డమీద బాలకష్ణ సంఘీభావం తెలిపారు. రిలే నిరాహార దీక్షలో జన్ను శ్రీనివాస్, పొన్నం ఆనంద్, నల్లమహేందర్, పోలబోయిన శ్రీనివాస్, ఎండీ. యాకూబ్ పాషా, ముత్తినేని .రమేష్, నాంపల్లి శ్రీశైలం ,కుమ్మరి కుంట్ల సదానందం, పాకాల మంజుల, చిన్న పెల్లి లతా , చిర్రకల తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి ఉద్యోగాలు పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు కంచె దూడయ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త సమ్మెకు ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పుటికల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గార్నపల్లి రాజు, కే రాజేంద్రప్రసాద్, కె సురేష్, ఎండి యాకుబ్ పాషా, ఉప్పుల రవి, వెంకట్ రెడ్డి, అనుమాండ్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలంటూ రిలే నిరాహార దీక్ష మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గురువారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడేల్లి లక్ష్మణ్ కుమార్, మండల అధ్యక్షులు రవీందర్రావులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజీ రాజు, వెంకటేష్, స్వామి రెడ్డి, అక్బర్ బాషా, కష్టాకర్, సునీల్, కోటయ్య, సారయ్య, మొగిలి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంతో పాటు కంఠాత్మకూర్, రామకష్టాపూర్, ధర్మారం, కౌకొండ, పులిగిల్ల, నార్లాపూర్, వరికోల్ , చర్లపల్లి, చౌటుపర్తి, నర్సక్కపల్లి, ముస్త్యాలపల్లి, రాయపర్తి, సర్వాపూర్ పలు గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం సమ్మెలో పాల్గొన్నారు. వారికి మద్దతుగా చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి సమ్మెలో పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి జిల్లా అధ్యక్షులు రామన్న, మండల అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి రమేష్, ట్రెజరీ నాగరాజు, శంకర్, వినయ్, పలు గ్రామాలకు చెందిన బిల్ కలెక్టర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల కార్మికుల సంఘం అధ్యక్షులు కాసు యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు బిక్షపతి, భూక్య నరసింహ, యాకూబ్, వెంకటలక్ష్మి, ఉస్మాన్ పాష, దూకుంట్ల రాములు, కత్తి కుమారస్వామి, రవి, రమేష్, వీరన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నెలాఖరు వరకు గొర్రెల పంపిణీ

12న తలపెట్టిన ముట్టడి తాత్కాలికంగా వాయిదా

రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జూలై నెలాఖరు వరకు ప్రభుత్వం 10 వేల మందికి గొర్రెలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తుండడంతో ఈనెల 12న నిర్వహించ తలపెట్టిన ముట్టడి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాడబోయిన లింగయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయడంలో ఆలస్యమవుతుండటంతో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండల కేంద్రాల్లో వివిధరూ పాల్లో నిరసనలు తెలపడంతోపాటు ఈనెల12న పశుసంవర్ధకశాఖ వద్దముట్టడికార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు ప్రకటించ డంతో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాంచందర్ బుధవారం జీపీఎంఎస్ ప్రతినిధి బృందం కిల్లె గోపాల్, ఉడుత రవీందర్, కలిసి కాడబోయిన లింగయ్య, తదితరులతో చర్చలు జరిపారన్నారు. గొర్ల పంపిణీలో దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ చేయా లనే డిమాండ్ మంచిదే అయినప్పటికీ అది తనపరిధిలో లేదని డైరెక్టర్ చెప్పారు. జులై నెలఖారులో 10 వేలమందికి పంపిణీ చేస్తామని, డీడీ చెల్లించిన లబ్దిదారులు 300 కిలో మీటర్ల బయట గొర్ల ను ఎంపిక చేసుకుని కొనుకునేందుకు అవకాశం కల్పిస్తామని హామీఇచ్చారు.

ఎమ్మెల్యే పెద్ది చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఖానాపురం



నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరుకు ఉత్తర్వులు తీసుకు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశా రు. ఖానాపురం మండల కేంద్రంలో బాణాసంచాపేల్చి సీఎం కేసిఆ ర్, మంత్రి హరీష్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రప టాలకు పాలాబిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రా వు, బిఆర్ఎస్ మండలఅధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామనరసయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కుంచారపు వెంకటరెడ్డి, బండి వెంకన్న, దేవినేని వేణుకృష్ణ, సర్పం చులు బాదావత్ బాలకిషన్, బాషబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం వెంటనే అందించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గత ఎండాకాలం సీజన్‌లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు, అలాగే అకాల వర్షాలతో పంటలు భీభత్సం సృష్టించి నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు గంగాధర్ రావు, సురేందర్ రావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు నోట్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ ప్రాథమిక పాఠశాల లో గురువారం ఎస్టియు వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయిని రమేష్ విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్ లు తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయులు నిరంజన్,రాజ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూస్ పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 75 జతల షూస్‌లను పంపిణీ చేసిన అదే గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఏల సోమసుందర్-మంజులత దంపతులు గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తుందని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగాలని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై శ్రీకాంత్,సర్పంచ్ ఈదునూరి రమాదేవి, బిఆర్ఎస్ నాయకులు తోటకూరి కిష్టయ్య,వైద్యాధికారి ఏల అనిల్ కుమార్,నీరటి కొమురయ్య,పల్సం నర్సింహ,కొంగ వేణు, ఉపాధ్యాయులు ఉమారాణి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతానికి కషి చేయాలని కోరుతూ కేసముద్రం మండల విద్యాశాఖ కో-ఆర్డినేటర్ షేక్ ఖాదర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా పిడిఎస్‌యూ కార్యదర్శి కామగోని శ్రావణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నారని, పాఠశాలలో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ సరిగా లేవని, కోన్ని పాఠశాలలో టాయిలెట్స్ లేక, ఉన్నవాటి నిర్వహణలో కూడా అలసత్వం వహిస్తున్నారని వారు అన్నారు.

ఖాళీ ప్లేట్లతో విద్యార్థుల ధర్నా

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ జూనియర్ కళాశాల కు అనుసంధానం గా వసతి గృహాన్ని ఏర్పాటు చేసి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేళోత్ సాయికుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్దులకు ఇచ్చిన హమి ప్రకారం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని స్థానిక నెహ్రూ సెంటర్ లో గురువారం ఖాళీ ప్లేట్లను ప్రదర్శిస్తూ విద్యార్దులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా జూనియర్ కళాశాల నుండి నెహ్రూ సెంటర్ వరకు విద్యార్దులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్,జిల్లా,మండల నాయకులు బానోత్ సింహద్రి, చరణ్,రాజేష్, హన్సిక, విద్యార్థులు పాల్గొన్నారు.

జిపి సిబ్బంది సమస్యలను పరిష్కరించండి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 46 వేల మంది గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా మొదటి రోజు సమ్మె విజయవంతమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియ బీకు, మండలాధ్యక్షుడు గుండాల సోమ నరసయ్య, అశోక్, ప్రశాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్స్ నిరవధిక సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ గ్రామ పంచాయతీ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ అయిన కారోబార్, బిల్ కలెక్టర్, స్లీపర్స్, ఎలక్ట్రిషన్, వాటర్ మాన్, డ్రైవర్ తదితరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా దశల వారి పోరాటాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోరుతూ వారి డిమాండ్ల సాధన కై గురువారం రాష్ట్రవ్యాప్తి నిరవధిక సమ్మెలో పాల్గొనడం జరిగింది. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం బేసిక్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు ఎస్డీఎల్సీ నాయకుడు నందగిరి వెంకటేశ్వర్లు సమ్మెకు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిల్లాకంటి సూర్యం, మండల 29 గ్రామ పంచాయతీల వర్కర్స్ ఆదిశేషులు, వెంకట్ రెడ్డి, ఐలయ్య, అఖిల్ చారి, వెంకన్న, రేణుక, శ్రీను, యకంబ్రం, సైదులు, మల్లేష్, రమేష్, రాంబాబు, అశోక్, ఎల్లమ్మ, స్వామి, రాంబాయ్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్36వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా సర్పంచుల ఫోరం వర్కింగ్ అధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్ పూలమాలవేసి ఇవాళ అర్పించారు ఈ కార్యక్రమంలో మహబూబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి సిపిఎం రూరల్ కార్యదర్శి దొడ్డెల రామ్మూర్తి వివిధ ప్రజాసంఘాల నాయకులు కామ సంజీవరావు తప్పట్ల వీరన్న బొడ్డు పెల్లి ఉపేంద్రం ఇనుగుర్తి సుధాకర్ , వెంకటేష్ బండారు వెంకటరమణ ఉన్నారు.